# శరీర ఆకృతిని ఎగతాళి చేయడం అమానవీయం?!

ఒక వ్యక్తి శారీరక ఆకృతి లేదా లక్షణాలను బట్టి అమానవీయ, అవమానకర, అసహ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని 'బాడీ షేమింగ్' అంటాం. ఇటీవలే భార్య అందంగా లేదని ఓ భర్త పెట్టిన వేధింపులతో అమాయక అబల ఆత్మహత్య చేసుకుంది. తన భార్య బాగా అందంగా ఉందని, వివాహేతర సంబంధం కలిగి ఉండవచ్చనే అనుమానంతో భార్యనే హత్య చేశాడో అనాగరిక మానవ మృగం. బాడీ షేమింగ్ దురాచారం పురుషులకు తక్కువగా, మహిళలకు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకరి శారీరక అవలక్షణం మరొకరి సంతోషానికి కారణం కారాదు. ఇలాంటి శారీరక వికారం కలిగిన వారిని జోకర్లుగా చూపించడం నేటి సినిమాలు/ టీవీ షోల్లో సాధారణం కావడం విచారకరం.

## వికార వ్యాఖ్యలు:

లావుగా ఉన్నోడిని 'బండోడని / దున్నపోతని/ పందిలా ఉన్నావని', సన్నగా ఉన్నోడిని 'బక్కోడని/పుల్లారావ్' అని, కంటి రంగును బట్టి 'పిల్లి కండ్లోడ'ని, దేహకండరాల్ని బట్టి 'లావు తోడలు/ బర్రె పిర్రలోడని' నేటి అసభ్య సమాజం తరుచుగా ఎగతాళి మాటల తూటాలు విసురుతూనే ఉంటున్నది. అమ్మాయి స్లిమ్‌గా ఉంటే 'కత్తి'లా ఉందని, చర్మం నలుపుగా ఉంటే 'కర్రోడ'ని, తెల్లగా ఉంటే 'ఎర్రోడని', దంత అమరికలో 'ఎత్తు పళ్లోడని', కురుచగా ఉన్నోళ్లను 'పొట్టోడని', ఆరడుగులా ఉన్నోళ్లని 'పొడుగోడని' అనేక అవమానకర దుర్భాషలను విసిరే ప్రభుద్ధులు మన మధ్యనే ఉన్నారు. ఆకారంపై వికార వ్యాఖ్యలు చేయడం అన్యాయం, అమానవీయం అని సమాజం గుర్తించాలి. సెలబ్రిటీల శరీర ఆకృతులపై అసహ్యకర కామెంట్స్ చేసే వ్యక్తుల మానసిక స్థితి కూడా సరిగ్గా ఉండక పోవచ్చని తెలుస్తున్నది. లావెక్కడం, నల్లగా ఉండడం, బట్టతల ఉండడం, పొట్టరావడం, శరీరాకృతి సరిగ్గా లేకపోవడం, స్టైల్‌గా కనిపించడం, హేయిర్ స్టైల్, పొడుగ్గా ఉండడం, పొట్టిగా ఉండడం లాంటివి సహజంగా వచ్చిన శారీరక మార్పులు మాత్రమే. ప్రత్యేక వస్త్రధారణ, మేకప్ అతిగా/తక్కువగా ఉండడం లాంటి సందర్భాలను ఆసరాగా చేసుకొని పోకిరి సమాజం మాటల ముళ్లతో గుండెల్లో గునపాలుదించుతానే ఉంటుంది. శరీర ఆకారాన్ని బట్టి కూడా పుట్టుకతోనే నలుపు చర్మం రావడం, పొట్టిగా ఉండడం, అంగవైకల్యం, బట్టతల లాంటివి ఎవరు కోరుకునే అంశాలు కావని మనందరికి తెలుసు.

## ట్రోలింగ్:

ఃమనుషుల శారీరక ఆకృతి పట్ల అసహ్యకరంగా 'ట్రోలింగ్' చేయడం అనే దురాచారం నేటి ఆధునిక సామాజిక మాధ్యమాల్లో సర్వ సాధారణమైంది. ఇలాంటి అసభ్యకర వ్యాఖ్యలు సదరు వ్యక్తుల మానసిక స్థితిపై దుష్ప్రభావాన్ని కలిగిస్తున్నాయి. నేడు జబర్దస్తుగా అంద వికారమే ఆధారంగా నవ్వుల షోల ఎపిసోడ్లు మనకు తాత్కాలిక ఆనందాన్ని కలిగించి ఉండవచ్చు. బూతుకు, కామెడీకి వ్యత్యాసం చెరిగి పోవచ్చు. మన సమాజం సన్నగా, తెల్లగా, అందంగా ఉన్న వారినే ఆరాదిస్తున్నది. ఇలాంటి వారినే సమాజంలో ప్రముఖులుగా, సినిమాల్లో హీరోలు/హీరోయిన్లుగా పూజించబడి అసంఖ్యాక అభిమానులను కలిగి ఉంటున్నారు. శారీరక కొలతలను సిక్స్ ప్యాక్, జీరో సైజ్‌లంటూ సమాజం ప్రమాణీకరించింది కూడా. శారీరక ఆకృతిలో తేడాలున్న వారిని 'అంద వికారులంటూ' ముద్ర వేస్తూ, నేటి సమాజంలో అమానవీయ, ఆక్షేపణీయ మాటల తూటాలు విసిరే దురాచారం వేగంగా విస్తరిస్తున్నట్లు కనబడుతున్నది.

## బాడీ షేమింగ్ దుష్ప్రభావాలు:

బాడీ షేమింగ్ అనాచారానికి గురైన ఆయా వ్యక్తులు మానసికంగా గాయపడడం, కుంగి పోవడం,ఏకాగ్రత కోల్పోవడం, ఆందోళన చెందడం, నిరాశకు గురి కావడం, ఇబ్బంది పడటం, ఆత్మవిశ్వాసం కోల్పోవడం, తన మీద తనకు కోపం రావడం, పది మందిలో నిలువక ఒంటరిగా ఉండి పోవడం, బెదిరింపులను లోను కావడం, ఆవేశంగా ప్రవర్తించడం, ఈటింగ్ డిసార్డర్స్, సెల్ఫ్-ఇంజురీకి పాల్పడడం, వ్యక్తిత్వం తిరోగమన దిశలో మారడం, నిరుత్సాహపడడం, మానసిక రుగ్మతలకు లోను కావడం, సమాజంలోకి/కాలేజీకి వెళ్లడానికి భయపడడం, భావోద్వేగ ఒత్తిడికి లోను కావడం జరుగుతుంది. బాడీ షేమింగ్ వ్యాఖ్యలు చేసేవారిలో బజారు రౌడీలు, శత్రువులు, పోకిరీలతో పాటు తల్లితండ్రులు, సోదర సోదరీమనులు, స్నేహితులు, క్లాస్‌మేట్స్, బంధువులు కూడా ఉండడం చూస్తున్నాం. నాగరికంగా కనిపించే మేక వన్నె గుంట నక్కలు కూడా నోరు జారడం కనిపిస్తున్నది. శరీర ఆకృతితో పాటు ధరించే దుస్తువులను బట్టి కూడా నెగెటివ్ కామెంట్స్ వింటుంటాం. బాడీ షేమింగ్‌లో వ్యక్తిలోని శరీర అమరికను ఇతరులతో పోల్చి హేళన చేయడం, వ్యక్తి ముందే నెగెటివ్ కామెంట్స్ చేయడం, వ్యక్తి లేనపుడు అసహ్యకర వ్యాఖ్యలు చేయడం జరుగుతుంది. శారీరక ఆకారం సరిగా లేని యువతులు, వాటిని వదలుకోవడానికి పలు ఖరీదైన ప్రమాదకర కాస్మటిక్స్, బ్యూటీ పార్లర్లు, సర్జరీలు, చికిత్సలు చేయించుకోవడానికి కూడా వెనుకబడడం లేదు. అధిక బరువుతో లావుగా ఉన్న వారిలో బాడీ షేమింగ్‌కు భయపడి 65 శాతం మంది బరువు తగ్గించుకోవడానికి అతిగా ఖర్చులు చేస్తున్నారు. బాలికల్లో 33 శాతం, బాలల్లో 25 శాతం మంది బరువు-ఆధార అవహేళనాలకు గురి అవుతున్నారు. లావుగా ఉన్న వారిని 84 శాతం మంది సహవిద్యార్థులు హేళన చేయడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 30 మిలియన్ల ప్రజలు బాడీ షేమింగ్ ఫలితంగా ఈటింగ్ డిసార్డర్ వలలో చిక్కుతున్నారు. బాడీ షేమింగ్‌కు గురైన వారిలో ఈటింగ్, స్లీపింగ్ డిజార్డర్స్ తరుచుగా కనిపిస్తాయని తెలుసు. కర్రకు పట్టిన చెదలుగా బాడీ షేమింగ్ అసహ్యకర వ్యాఖ్యలు వ్యక్తి మనసును ఛిద్రం చేస్తాయి.

## శరీర ఆకృతి దైవప్రసాదం:

శారీరక ఆకృతి మన చేతిలో లేదు. ఇది పుట్టుకతోనే దేవుడు ప్రసాదించినదని నమ్ముతాం. చర్మ రంగు, ఎత్తు, జుట్టు, కళ్లు, లావు లాంటివి జన్మతహ సంక్రమించవచ్చు. సాధారణ జీవనశైలి కలిగిన వారు కూడా సహజంగా లావుగా కనిపిస్తారు. ఇలాంటి వ్యక్తులు బాడీ షేమింగ్‌ను తీవ్రంగా తీసుకోకుండా మానసికంగా ధృఢంగా ఉండే ప్రయత్నం చేయాలి. మనం పట్టించుకొని భయపడినంత కాలం పోకిరీలు హేళన చేస్తూనే ఉంటారు. మనం ప్రతిస్పందించని వేళ, ఎదురు తిరిగి చెప్పు చేత పట్టిన వేళ, అల్లరి మూకలు తోక ముడిచే అవకాశం ఉంటుంది. మానసిక సౌందర్యంతోనే శారీరక వికారాన్ని జయించాలి. నల్లగా, లావుగా, పొట్టిగా ఉన్న వారెందరో ప్రపంచ ఖ్యాతిని పొందడం మనం చూశాం. మన శరీరాన్ని మనమే ప్రేమించుకోవడం ప్రారంభించాలి. బాడీ షేమింగ్‌ను పట్టించుకోకుండా తమ తమ వృత్తుల పట్ల దృష్టి కేంద్రీకృకరించాలి. మన మనసును మన నియంత్రణలో ఉంచుకుంటూ, ఆశావహ జీవనశైలిని అలవర్చుకుంటూ, ఆనందంగా ఉండేందుకు కృషి చేయాలి.

## బాడీ షేమింగ్ ప్రాణాంతకం:

బాడీ షేమింగ్‌ను బహు తేలికగా తీసుకుంటూ, అమానవీయ అశ్లీల క్రీడలో నిండు మనసులు మానసికంగా కృంగి పోయి ఆత్మహత్యల వరకు దారితీయడం అత్యంత దారుణం. బాడీ షేమింగ్ అశ్లీల, అమానవీయ, అభ్యంతరకర దురాచారానికి దూరంగా సమాజం వికసించాలి. మనిషిని మనిషిగా చూడగలగాలి. శరీర ఆకృతిని బట్టి ఎగతాళి చేయడం, అసహ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని నేరంగా భావించాలి. స్పష్టమైన శిక్షలు ఉండేలా చట్టంలో మార్పులు తేవాలి. మనిషిలో మానవత్వపు పరిమళాలు గుబాళించాలి. ఇకనైన అభ్యంతరకర వ్యాఖ్యలకు తిలోదకాలిచ్చి, మానవీతను ప్రదర్శిద్దాం. మనుషులంతా ఒక్కటే అని నినదిద్దాం. బాహ్య సౌందర్యానికి బదులు అంతర్ సౌందర్యానికి పట్టం కడదాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ధనిక రాష్ట్రమైన తెలంగాణలో తగ్గిపోతున్న స్థిరాస్తులు

### - తప్పుడు ఆర్థిక విధానాలను అనుసరిస్తున్న తెలంగాణా ప్రభుత్వం
### -కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ ఫిర్యాదు



న్యూ డిల్లీ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను రాజ్యసభలోని మంత్రి కార్యాలయం లో ఉప్పల్ బిజెపి మాజీ శాసనసభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మరియు జి మనోహర్ రెడ్డి కలిసి అర్థగంటసేపు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై, ప్రభుత్వం అనుసరిస్తు తప్పుడు ఆర్థిక విధానాలపై. ఆదాయ వనరులు పెంచుకోవడం కొరకు పూర్తిగా మద్యం అమ్మకాలపై మరియు భూముల అమ్మకాల మీదనే ఆధారపడినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి ప్రభాకర్ తీసుకొని వెళ్లారు . స్థానిక సంస్థల అభివృద్ధికై కేంద్రం ఆర్థిక సంఘం ద్వారా అందిస్తున్నటువంటి నిధుల్ని పూర్తిగా కూడా పక్కదారి పట్టాయని . పంచాయతీల జీతభత్యం ,కొరకు విద్యుత్తు బిల్లుల కొరకు, ట్రాక్టర్ల ఇన్స్టాల్మెంట్ల కొరకు మళ్లిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్న విషయాన్ని ప్రత్యేకంగా వారి దృష్టికి తీసుకెళ్లారు. ఆవాస్ యోజన ,సడక్ యోజన స్మార్ట్ సిటీ పనులు నిధులు కూడా అలాగే జరుగుతున్నాయని తెలియజేశారు . కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత కార్యక్రమాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల చేయక విద్య ,వైద్య ,ఉపాధి, రంగంలో మునిగిపోతున్నాయని ప్రభాకర్ పేర్కొన్నారు రేషన్ బియ్యం పంపిణీలో కేంద్రం ఏ రకంగా అయితే కేంద్ర ప్రభుత్వ వాటా రాష్ట్ర ప్రభుత్వ వాటాను లబ్ధిదారులకు తెలియజేస్తూ రసీదులు ఇస్తున్నదో అలాగే ప్రతి ప్రతి పనిలో కూడా జరిగేటట్టు చూడాలని బోర్డులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆర్థిక మంత్రిని కోరారు. ఎఫ్ ఆర్ బి ఎం పెంచుకుంటూ పోతే మరింత దివాలా కోరు పరిస్థితి దాపరించే అవకాశం ఉందని వారి దృష్టికి తీసుకెళ్లారు ఖజానా ఖాళీ అవ్వడంతో. మద్యం అమ్మ కాలనీ కూడా ముందస్తుగా అప్లికేషన్స్ మరియు టెండర్లు తీసుకొచ్చి నిధులు సమకూర్చుకోవటం కొరకు ప్రయత్నాలు జరుగుతున్నాయి ధనిక రాష్ట్రమైన తెలంగాణ లో స్థిరాస్తులు తగ్గిపోతున్నాయని . తెలంగాణ ప్రజలకు, ఉద్యోగులకు విద్యార్థులకు ఇది అర్థమైందని ఆర్థిక పరిస్థితి గాడిలో పెట్టడం కొరకు ఆర్థికపరమైన సమీక్షని నిర్వహించాలని కేంద్రమంత్రిని కోరారు .ప్రభుత్వ శాఖ లా పరమైన సమీక్షలు ఇప్పటికే ప్రారంభమైనాయని ఇవి కొనసాగుతాయని కేంద్ర ఆర్థిక మంత్రి తెలియజేశారు

# పరవాడ ఎన్టీపీసీలో ప్రమాదం - ఇద్దరు కార్మికులు దుర్మరణం..

అమరావతి, ఆగష్టు 10:విశాఖపట్నం పరవాడలోని సింహాద్రి ఎన్టీపీసీలో ప్రమాదం సంభవించింది.

ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు మృత్యువాతపడ్డారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సింహాద్రి ఎన్టీపీసీలో ఎఫ్ జీడీ నిర్మాణ పనులు జరుగుతుండగా, ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

కేబుల్ ట్రాక్ బెల్ట్ తెగిపోవడంతో 15 మీటర్ల ఎత్తు నుంచి నిర్మాణ కార్మికులు కిందపడిపోయారు.

క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. గాయపడిన ముగ్గురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉంది. మృతులు, క్షతగాత్రులు పశ్చిమ బెంగాల్ కు చెందినవారిగా గుర్తించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిజాయితీగా వ్యాపారం చేయండి లేదంటే చర్యలు తప్పవు-వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



హన్మకొండ, ఆగష్టు 10:(నేటి నిజం ప్రతినిధి): నిజాయితీగా వ్యాపారం చేయండి లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ పాత ఇనుప సామాను కొనుగోలు వ్యాపారస్తులు, ఆటో కన్సల్టెన్సీ యాజమాన్యంకి సూచించారు. కమిషనరేట్ పరిధిలో వాహనచోరీల నియంత్రణకై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ట్రై సిటీ పరిధిలోని పాత సామాను కోనుగోలు వ్యాపారస్థులతో పాటు ఆటో కన్సల్టెన్సీ నిర్వహకులతో గురువారం భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో పోలీస్ కమిషనర్ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ చోరీకి గురైన ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడం ద్వారా సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు జరిగే నష్టంతో పాటు, దేశానికి ఎవిధంగా నష్టం వాటిల్లుతుందో పోలీస్ కమిషనర్ వ్యాపారసులకు వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాతుడూ డబ్బు సంపాదనే లక్ష్యంగా చోరీకి గురైనయిన వాహనాల కొనుగోలు చేయడం సరికాదని, నిబంధనలు పాటిస్తూ వ్యాపారం నిర్వహించుకోవాలని, ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు అధికంగా వినియోగించే ద్విచక్ర వాహనాన్ని దొంగల నుండి కోనుగోలు చేసి వాటిని తుక్కు రూపంలో తరలించడం మానుకోవాలని. పాత ఇనుప సామాను, సెకండ్ హ్యాండ్ వాహన విక్రయ వ్యాపారస్థులు ముఖ్యంగా ఎదైన వాహనం కొనుగోలు చేసే సమయంలో తప్పని సరిగా వాహనం విక్రయించే వ్యక్తులకు సంబంధించి ఆధార్ లాంటి గుర్తింపు కార్డులతో పాటు, వారి సెల్ఫోన్ నంబర్ తీసుకోవాలని, వాహనం కొనుగోలు చేసే సమయంలోనే వారికి ఫోన్ చేసి నిజనిర్ధారణ. చేసుకోవాలని, వాహనాల క్రయ విక్రయాలకు సంబంధించి మార్గదర్శకాలు పాటిస్తూ, రికార్డులను రూపోందించుకోవాలని, ముఖ్యంగా ఒరిజినల్ పత్రాలు వుంటేనే వాహనాలను కొనుగోలు చేయాలని, ప్రతి వ్యాపార కేంద్రంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైన వ్యాపారస్తులు చట్టవ్యతిరేకంగా వాహన కొనుగోలుకు పాల్పడితే ఒకటి, రెండు మార్లు మినహాయింపు ఇవ్వబడుతుందని లేదంటే వ్యాపాస్థులపై పిడియాక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామని, నిజాయితీగా వ్యాపారం నిర్వహించుకుంటే పోలీసుల వేధింపులు వుండవని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్, ఏసిపిలు మల్లయ్య, రమేష్ కుమార్, కిరణ్ కుమార్, డేవిడ్ రాజు , సతీష్ బాబుతో పాటు ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు..

# బిసి బిల్లుకై పార్లమెంట్ వద్ద బీసీల భారీ ప్రదర్శన?.

### -జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా..
### - బి.సిలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
### - కేంద్ర ప్రభుత్వం బీసీల బడ్జెటు 2 లక్షల కోట్లకు కేటాయించాలని డిమాండ్

న్యూ ఢిల్లీ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పార్లమెంట్ లో బిసి బిలు పెట్టాలని ,బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిసి బర్జెట్ ను2 లక్షల కోట్లకు పెంచాలని, కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు



రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో గుజ్జ సత్యం జాతీయ ఉపాధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మరియు లాల్ కృష్ణ తెలంగాణ కన్వీనర్ అధ్యక్షతన బీసీలు మహా ధర్నా నిర్వహించారు. వైయస్సార్సీపి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు అతిధిగా హాజరయ్యారు .తెలుగు రాష్ట్రాలనుండి వందలాది మంది వివిధ బిసి సంఘాలు, అనుబంద సంఘాలకు చెందినా కార్యకర్తలు హాజరైనార్టు.అంతకు ముందు పార్లమెంటు వద్ద ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్బంగా భారీ ఎత్తున పొలిసు బలగాలను మొహరించారు.ఈ సందర్బంగా ధర్నాను ఉద్దేశించి ఆర్, కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ - పార్లమెంట్ ఎన్నికలలో బి సి లకు అన్ని రాజకీయ పార్టీలు బి సి లకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని కోరారు. బి.సి లకు అన్యాయం చేసే పార్టీల బరతం పడతామని హెచ్చరించారు.అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 75 సం.లుగా అన్యాయం చేస్తూన్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుం టున్నారని విమర్శించారు. బి సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలజ ని,త్వరలో జరుపబోయే జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలని డిమాండ్ చేసారు.అలాగే బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలని,బి.సి ల విద్య - ఉద్యోగ రిజర్వేషన్లు పై యున్న క్రిమిలేయర్ ను తొలగించాలని డిమాండ్ చేసారు.. బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలని. హై కోర్టు - సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో ాఅ/ాు/ఃఅ- రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని,ప్రైవేటు రంగం లో ాఅ/ాు/ఃఅ లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు. ఈ మహా ధర్నాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం,తెలంగాణా రాష్ట్ర కాన్వినర్ లాల్ కృష్ణ, బిసి విద్యార్థి సంఘం తెలంగాణా అధ్యక్షులు అంజి, బిసి ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, డిల్లీ ఇంచార్జ్ కర్రి వేనుమాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్ మరియు తెలంగాణ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జలపల్లి కిరణ్, హైదరాబాద్ గ్రేటర్ ఉపాధ్యక్షులు పండరినాథ్, రఘుపతి ,వంశీ , మురళి , నాగేశ్వరరావు ,పెండిప్రోలు రామ్మూర్తి, శ్రీమన్నారాయణ భూమన యాదవ్ , రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.




## సుల్తాన్ బజార్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్ ను సన్మానిస్తున్న సుదర్శన్

హైదరాబాద్ ఆగష్టు 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నారాయణ గూడా లో సుల్తాన్ బజార్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్ మరియు నారాయణ గూడా ట్రాఫిక్ సి ఐ సత్యనారాయణ లను శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పాటు వినాయకుని ప్రతిమను బహుకరించారు.ఈ కార్యక్రమం లో పురుషోత్తం రావు తదితరులు పాల్గొన్నారు

# నాడు చెత్తకుండీలో చిన్నారి..నేడు అసిస్టెంట్ కమిషనర్ హోదాలో...




అసోం ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); తల్లి కన్న బిడ్డో.. చెత్తకుప్ప పాలైంది.. అదృష్టం బావుండి ఓ నాన్న కాని నాన్న కంట పడింది. అసోంలోని తీన్ సుఖియా జిల్లాకు చెందిన సోబరన్ బండిమీద కురగాయలు పెట్టుకుని వీధివీధి తిరుగుతూ అమ్ముతుండేవాడు. అదే ఆధారంగా బతుకుతున్నాడు. తల్లి దండ్రులు ఇద్దరూ పెద్దవారు కావడం వారిని చూసుకునే బాధ్యత తనపై పడడంతో పెళ్లి చేసుకోవాలని కూడా ఆలోచించలేకపోయాడు. రోజులానే ఓ రోజు కూరగాయలు అమ్మి చీకటి పడిన తరువాత ఇంటికి వస్తున్నాడు. ఇంతలో ఓ చిన్నారి ఏడుపు వినిపించింది. తల్లి పొత్తిళ్లలో ఉండాల్సిన ఓ పసికందు చెత్తకుప్పలో ఏడుస్తూ కనిపించింది. పరుగున వెళ్లి చుట్టూ చూశాడు. పాప తాలూకూ ఎవరూ కనిపించలేదు. ఏజన్మ బంధమో నాకోసమే పుట్టిందేమో అనుకుని ఆప్యాయంగా అక్కున చేర్చుకున్నాడు. అమ్మానాన్నా అన్నీ తానై పెంచి పెద్ద చేశాడు. 25 ఏళ్లు వచ్చిన ఆ అమ్మాయి.. నాన్నా నీ కష్టం ఊరికే పోలేదు.. అసిస్టెంట్ కమిషనర్ అయ్యానంటూ తనకి ఉద్యోగం వచ్చిన ఆర్డర్స్ తండ్రి సోబరన్ చేతిలో పెట్టింది.ఆ మట్టిలో మాణిక్యం..

# అమృతోత్సవాల ముగింపు సందర్భంగా మాజీ సైనికులకు ఘన సన్మానం



మేడ్చల్ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లాలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీలో 75 సంవత్సరాల స్వతంత్ర అమృతోత్సవాల ముగింపు సందర్భంగా “మేరా మాటీ–మేరా దేశ్” శినా మట్టి నా దేశంరి అభియాన్ లో భాగంగా మాజీ సైనికులను సన్మానించే కార్యక్రమం బుధవారం భారతీయ జనతాపార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాట్మెంటన్ కోర్ట్, వాయుశక్తినగర్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ నందు నిర్వహించారు .

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి మాట్లాడుతు మార్చి 12,2021న ప్రారంభమైన స్వాతంత్ర అమృత మహోత్సవాలు ఆగస్టు 2023లో ముగియ నున్న కారణంగా దేశం కోసం పోరాడిన వీరులకు, అమరులకు వందనం అనే కార్యక్రమాన్ని బీజేపి కేంద్ర మరియు రాష్ట్రపార్టీ ఆదేశాను సారం... మన దేశం మన మట్టి మనందరిని కలుపుతుంది “నేను పుట్టిన నేల నన్ను కన్న దేశం “మాటికో నిషాన్ - విరోన్ కా వందన్ మన మట్టికి నమస్సులు - మన వీరులకు వందనం కాబట్టి మట్టికి నివాళులు అర్పిస్తూ, వీరులకు వందనం అర్పించే ఉదేశ్యంతో ఈ రోజు మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీలో మాజీ సైనికులందరినీ ఘనంగా సన్మానించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపి ప్రధానకార్యదర్శి జిల్లాల తిరుమల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అచ్చిమి నర్సింహా, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపి అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్, నాగారం మున్సిపాలిటీ బీజేపి అధ్యక్షులు బుద్దవరం వేణుగోపాల్, దమ్మాయిగూడ మునిసిపాలిటీ అధ్యక్షులు మోర నాగమల్లారెడ్డి,వంగేటి బల్వంత్ రెడ్డి, దమ్మాయిగూడ యువ మోర్చా అధ్యక్షులు,జరిపేటి ఆంజనేయులు ఓబీసీ మోర్చా అధ్యక్షులు, మేడ్చల్ రురల్ జిల్లా మరియు దమ్మాయిగూడ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు బలరాం సింగ్, శ్రవణ్ కుమార్, విక్రమ్ సింగ్, రఘునాథ్ సింగ్, హరి కుమార్ , మధుసూదన్, శోభా,తోట నరేష్, చక్రపాణి, కృష్ణ , రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల, మున్సిపాలిటీల, కార్పొరేషన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీలో ఉప కులాలకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇవ్వాలి

హైదరాబాద్ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కాంగ్రెస్ పార్టీ మీద బిసి ప్రజలకు నమ్మకం కలగాలంటే అత్యంత వెనుకబడిన కులాలైన బీసీ లో ఉప కులాలు, ఎస్సీ లో ఉప కులాలు, ఎస్టీలో ఉప కులాలు, వీరిలో 25 నుంచి 35 సంవత్సరాల లోపు కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీలో పని చేయుచున్న వారిని గుర్తించి పార్టీ వారికి అండగా ఉండి టికెట్లు ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపకులాల ప్రజలు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసారు. దక్షిణ తెలంగాణలో నాలుగు, మధ్య తెలంగాణలో నాలుగు, ఉత్తర తెలంగాణలో నాలుగు, మొత్తం 12 సీట్లు ఇచ్చిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సునాయాసంగా గెలవడానికి చాలా ఈజీగా ఉంటదని వారు అభిప్రాయ పడ్డారు.ఎస్సీ ఉప కులాల ప్రజలు ఎస్టీ ఉ పకులాల ప్రజలు బీసీ ఉపకులాల ప్రజలు అఖిల భారత కాంగ్రెస్ పార్టీని కోరారు

# “12 న నర్సింగ్ విద్యార్థులు..అవకాశాలు ..సవాళ్లు” అనే అంశంపై సదస్సు



సిద్దిపేట ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ట్రైనుడు నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు స్టూడెంట్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి 3 వ ద్వై వార్షిక రాష్ట్ర సదస్సు ఆగస్టు 12 న తెలంగాణ రాష్ట్రము ఆధ్వర్యంలో ”నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మరియు ప్రెస్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ మెంబర్ లిల్లీ మేరి తెలిపారు.ఈ మేరకు సిద్దిపేటలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావును కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. నర్సింగ్ విద్యార్థులను శక్తివంతం చేయడం.. అవకాశాలు మరియు సవాళ్లు” అనే అంశం పై రైలు కళారంగ్, బోయ గోడ, సికింద్రాబాద్ యందు రాష్ట్ర సదస్సు జరుపు తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమము నకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు , రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, ట్రైనుడు నర్సెస్ అసోని యేషన్ ఆఫ్ ఇండియా, సౌత్ రీజియన్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జైనీ కెంపు, డిప్యూటీ డైరెక్టర్ నర్సింగ్ ప్రొఫెసర్ విద్యుల్లత, తెలంగాణ రాష్ట్ర నర్సింగ్ మిడ్ వైఫరీ కౌన్సిల్ రిజిస్ట్రార్ విద్యావతి తదితరులు పాల్గొంటా రని ఆర్గనైజర్స్ రాష్ట్ర అధ్యక్షులు, ట్రైనుడు నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజేశ్వరి, సెక్రటరీ స్వరాజ్యవాణి సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మరియు ప్రెస్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ మెంబర్ లిల్లీ మేరి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# తండ్రి బీరు తాగుతుండగా.. ఆ విమానాన్ని నడిపిన 11 ఏళ్ల కొడుకు

బ్యూనస్ ఏరిస్ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: బ్రెజిల్‌లో తండ్రీకొడుకులు విమానాన్ని నడుపుతున్న వీడియో ఒకటి వైరల్ అవుతోంది. అయితే తండ్రి బీరు తాగుతుండగా.. 11 ఏళ్ల కొడుకు ఆ విమానాన్ని నడుపుతున్న వీడియో ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. నిజానికి ఆ తండ్రీకొడుకులు విమానం ప్రమాదంలో మరణించారు. కానీ ఆ ఇద్దరికి చెందిన ఓ వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది.

# మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల అక్రమాస్తుల చిట్టా

## - జీతం నెలకు రూ.45 వేలు.. రూ.10 కోట్లకు పైగా విలువైన ఆస్తులు

భోపాల్ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ అధికారుల అక్రమాస్తుల చిట్టా ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఇటీవలే ఆ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ లో కాంట్రాక్టు ఇన్‌ఛార్జి అసిస్టెంట్ ఇంజినీర్ అక్రమాస్తులు చూసి అధికారులు షాక్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఓ రిటైర్డ్ ఉద్యోగి ఆస్తులు చూసి విస్తుపోయారు. ఆరోగ్య శాఖలో చిరుద్యోగిగా పనిచేసిన వ్యక్తి ఏకంగా రూ.కోట్లల్లో ఆస్తులను కూడబెట్టారు.

అష్వాక్ అలీ మధ్యప్రదేశ్ ఆరోగ్య శాఖ విభాగం లో స్టోర్ కీపర్ గా పని చేస్తూ నెలకు రూ.45 వేల జీతం పొందేవాడు. ప్రస్తుతం అతను రిటైర్ అయ్యారు. అయితే, అలీ వద్ద ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్టు సమాచారం అందుకున్న లోకాయుక్త అధికారులు ఆయన ఇంట్లో తాజాగా సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో రూ.10 కోట్లకు పైగా విలువైన ఆస్తులను కొనుగొన్నారు. రూ.46 లక్షల విలువైన బంగారం, వెండితోపాటు రూ.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

అంతేకాదు.. అలీ ఇంట్లోని వస్తువులు చూసి అధికారులు నోరెళ్లబెట్టారు. మాడ్యులర్ కిచెన్, లక్షల రూపాయల విలువైన షాన్డిలియర్, ఖరీదైన సోఫాలు, సోకేసులు, రిఫ్రిజరేటర్, టీవీ ఉన్నాయి. ఓ చిరుద్యోగిగా పనిచేసిన వ్యక్తి ఇంట్లో ఇంత ఖరీదైన వస్తువులు చూసి షాక్ అయ్యారు. మొత్తం ఆయన ఆస్తుల విలువ రూ. 10 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అలీ భార్య, కుమారుడు, కుమార్తె పేరిట ఉన్న రూ. 1.25 కోట్ల విలువైన ఆస్తులకు సంబంధించిన 16 స్థిరాస్తుల పేపర్లు అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

వీటితోపాటు నాలుగు భవనాలు, ఒక నిర్మాణంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గురించి కూడా సమాచారం అందుకున్నారు. అంతేకాదు, మూడంతస్తుల భవనంలో ఓ పాఠశాలను కూడా నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. ఈ మేరకు అలీపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగిని మరో అవినీతి భాగోతం

మధ్యప్రదేశ్ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ లో కాంట్రాక్టు ఇన్‌ఛార్జి అసిస్టెంట్ ఇంజినీర్ గా పనిచేస్తున్న హేమ మీనా ఇంట్లో మే నెలలో లోకాయుక్త అధికారులు సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. నెలకు రూ.30వేలు జీతం తీసుకునే మీనా.. కోట్లల్లో ఆస్తులు కూడబెట్టినట్లు తేలింది. ఆ సోదాల్లో ఏకంగా రూ.7 కోట్లకు పైనే ఆస్తులు బయటపడ్డాయి. వాటితోపాటు 7 లగ్జరీ కార్లు, విలువైన గిర్ జాతికి చెందిన రెండు డజన్ల పశువులతోపాటు రూ.30 లక్షల విలువ చేసే 98 ఇంచెస్ అత్యాధునిక టీవీ, కోటి విలువైన విలాసవంతమైన ఇల్లు, ఆమె నివాస ప్రాంగణంలో 100 కుక్కలు, పూర్తి వైర్‌లెస్ కమ్యూనికేషన్ సిస్టమ్, మొబైల్ జామర్‌లు, ఇతర విలువైన వస్తువులను కూడా అధికారుల సోదాల్లో బయటపడ్డాయి.

# ప్రసవానికి, మళ్లీ గర్భం ధరించడానికి మధ్య కనీసం 18 నెలల వ్యవధి ఉండాలి

హైదరాబాద్ ఆగష్టు 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అది సిజేరియన్ అయినా, నార్మల్ డెలివరీ అయినా.. ప్రసవానికి, మళ్లీ గర్భం ధరించడానికి మధ్య కనీసం పద్దెనిమిది నెలల వ్యవధి ఉండాలి. ఈ నియమం తల్లీ బిడ్డలు ఇద్దరికీ మంచిది. ఒకసారి బిడ్డకు జన్మనిచ్చాక తల్లి శరీరం పూర్తిగా కోలుకోవడానికి కనీసం ఏడాదిన్నర పడుతుంది. అలా కాకుండా ముందుగానే గర్భం ధరిస్తే శరీరానికి మరో బిడ్డను మోసే శక్తి ఉండదు. నెలలు నిండకుండానే ప్రసవం కావడం, తక్కువ బరువుతో బిడ్డ పుట్టడం లాంటివి జరుగుతాయి.అంతేకాదు, బిడ్డకు రకరకాల ఆరోగ్య సమస్యలూ రావచ్చు. తొలి బిడ్డకు పాలిస్తూనే, మరో బిడ్డను మోయడం వల్ల తల్లికి రక్తం సరిపోక ఎనీమియా రావచ్చు. అలాగే ఎడం పాటించకుండా గర్భం ధరించడం వల్ల తొలిబిడ్డకు కనీసం ఏడాది, ఏడాదిన్నర పాటు పాలు పట్టే అవకాశం ఉండదు. దీంతో బిడ్డ మీద సరిగా శ్రద్ధ పెట్టలేరు. కడుపులోని పాపాయే కాదు, పుట్టిన బిడ్డా ఆరోగ్యంగా ఎదగలేదు. కాబట్టి, మీరు తప్పకుండా ఈ ఎడం పాటించాలని గైనకాలజిస్ట్ లు చూచిస్తున్నారు.

# పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన కృష్ణ స్వామి ముదిరాజ్

## -హోం మంత్రికి జయంతి వేడుకలకు ఆహ్వాన పత్రికను అందించిన పుట్టి యాదగిరి ముదిరాజ్



హైదరాబాద్ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); హైదరాబాద్ మాజీ మేయర్ స్వర్గీయ కృష్ణస్వామి ముదిరాజ్ 130వ జయంతి పురస్కరించుకొని ఆగస్టు 25న జరిగే స్వర్గీయ కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పాల్గొనాలని తెలంగాణ ముదిరాజు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో అంబర్పేట శాసనసభ్యులు కాలేరు వెంకటేశం తో కలిసి కార్యవర్గం సభ్యులు కలిసి సెక్రటేరియట్లో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ అలీ లను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పుట్టి యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ కృష్ణ స్వామి ముదిరాజ్ నగర పాలకుడిగా పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని సమాజసేవ దృక్పథం తో మతసామరస్య సంస్థలను స్థాపించి ప్రజా చరణ పొందాలని అన్నారు. ఈ జయంతి వేడుకలలు ఎస్.కె సత్య కమల ఫంక్షన్ హాల్ గోవింద్ నగర్ అంబర్పేట్ నందు ఘనంగా నిర్వహించే ఈ జయంతి వేడుకలకు నగరంలోని ముదిరాజ్ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు చింతల నవీన్ ముదిరాజ్, యం. సతీష్ ముదిరాజ్, డప్పు అంజయ్య ముదిరాజ్, తూర్పు రామచందర్ ముదిరాజ్, కొరివి లక్ష్మణ్ ముదిరాజ్, వి బాలరాజు ముదిరాజ్, చింతల సత్యనారాయణ ముదిరాజ్, నగర అధ్యక్షుడు మహేష్ ముదిరాజ్, మోర శ్రీరాములు ముదిరాజ్, అనంతయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం జగన్ చొరవతో బీసీల ప్రైవేట్ బిల్లుతో అన్ని పార్టీల్లో బీసీలవాదం

## - విజయసాయి రెడ్డికి అభినందనలు తెలిపిన కర్రి వేణుమాధవ్



న్యూ ఢిల్లీ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఢిల్లీ జంతర్ మంతర్ ప్రోగ్రాం మరియు పార్లమెంట్లో వివిధ పార్టీల నాయకుల్ని కలుస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతలు ఈ సందర్భంగా వైఎస్ ఆర్సిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి విజయసాయి రెడ్డి గారిని రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు యాదవ్ తో కలిసి గత మూడు సంవత్సరాల క్రితం రాజ్యసభలో ప్రైవేటు బిల్లుగా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ విషయంపై మాట్లాడి బీసీలు మనసు గెలుచుకున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జి కర్రి వేణుమాధవ్ అన్నారు.ఆ తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీలు దళపతి అయినటువంటి 50 సంవత్సరాలు ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్య రాజ్యసభ కేటాయించడం తదుపరి దేశంలోని ప్రధాన ప్రతిపక్ష అయిన కాంగ్రెస్ పార్టీ తమ నాయకుడు రాహుల్ గాంధీ సైతం బీసీ జనగణన పై మాట్లాడటం బీసీ ఉద్యమానికి మరింత ఊపునిచ్చిందని అన్నారు. ఈరోజు వివిధ పార్టీల నాయకులను కలిసి పార్లమెంట్లో బీసీల డిమాండ్లు అయిన చట్టసభల్లో రిజర్వేషన్లు ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ జన గణనలో కుల గణన బీసీ ఉద్యోగుల ప్రమోషన్ల రిజర్వేషన్లు పలు విషయాలపై చర్చించారు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సైతం అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ నాయకులను సమన్వయం చేసి ప్రధాని నరేంద్ర మోడీని ఒప్పించి చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు కేటాయించే విధంగా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్టుగా కర్రి వేణుమాధవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం,తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ, బిసి విద్యార్థి సంఘం తెలంగాణా అధ్యక్షులు అంజి, బీసీ ఇక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్ మరియు తెలంగాణ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జలపల్లి కిరణ్, వంశీ తెలంగాణ సర్ప ంచుల సంఘం అధ్యక్షుడు, భూమన యాదవ్ పలువురు పాల్గొన్నారు.

# మరో వివాదంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

## - లోక్‌సభలో ఆయన ఫ్లయింగ్ కిస్

## -దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ

న్యూఢిల్లీ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీమరో వివాదంలో ఇరుక్కున్నారు. లోక్‌సభలో ఆయన ఫ్లయింగ్ కిస్ ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన ఫ్లయింగ్ కిస్‌పై వివాదం చెలరేగింది.

అయితే ఆ కిస్ ఎవరికి ఇచ్చారన్నది స్పష్టంగా తెలియదు. కానీ అవిశ్వాస తీర్మానంపై ప్రసంగం ముగించే సమయంలో ఆయన ఫ్లయింగ్ కిస్ ఇచ్చారు. ఇక రాహుల్ తర్వాత అవిశ్వాస తీర్మానంపై కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మాట్లాడారు. రాహుల్ గాంధీ ప్రవర్తన సరిగా లేదని ఆమె ఆరోపించారు. బీజేపీ మహిళా ఎంపీలపై రాహుల్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చినట్లు ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. బహుశా మంత్రి స్మృతి ఇరానీని టార్గెట్ చేస్తూ రాహుల్ ఆ కిస్సింగ్ సంకేతాలు ఇచ్చి ఉంటాడేమో అని భావిస్తున్నారు.లోక్‌సభలో ఇవాళ తన ప్రసంగం సమయంలో రాహుల్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారు. దీనిపై కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అభ్యంతరం వ్యక్తం చేశారు. స్త్రీద్వేషి మాత్రమే ఇలాంటి సంకేతాలు చేస్తారని స్మృతి విమర్శించారు. బీజేపీ మహిళా ఎంపీలు రాహుల్ ప్రవర్తనపై స్పీకర్ బిర్లాకు ఫిర్యాదు చేశారు.

# కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న మహిళా, ఒంటరి పురుష ఉద్యోగులకు శుభవార్త

## - పిల్లల సంరక్షణ నిమిత్తం ఏకంగా 730 రోజులు సెలవులకు అర్హులు

న్యూఢిల్లీ ఆగష్టు 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న మహిళా, ఒంటరి పురుష ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. పిల్లల సంరక్షణ నిమిత్తం ఏకంగా 730 రోజులు సెలవులకు అర్హులని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభకు లిఖిత పూర్వకంగా వెల్లడించారు.“ సివిల్ సర్వీసులు, కేంద్ర వ్యవహారాలతో సంబంధ మున్న శాఖలు, విభాగాల్లో నియమించబడ్డ ప్రభుత్వ మహిళా, ఒంటరి పురుష ఉద్యోగు లు తమ పిల్లల సంరక్షణ సెలవులకు అర్హు లు. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్, 1972 లోని రూల్ 43-సీ ప్రకారం ఉద్యోగులకు సెలవులు లభిస్తాయి. ఉద్యోగులు తమ పూర్తి కాల సర్వీసులో గరిష్ఠంగా 730 రోజులు సెలవులకు అర్హులు. ఈ విషయ ంలో జీవించి ఉన్న ఇద్దరు పెద్ద పిల్లల వయసు 18 ఏళ్ల వరకు, అంగవైకల్యమున్న పిల్లల విషయంలో వయసుకు పరిమితలేదు”అని మంత్రిజితేంద్రసింగ్ పార్లమెంట్‌కు వివరించారు.

# పవన్ సమక్షంలో జనసేనలో చేరిన మాజీ మంత్రి పడాల అరుణ



విశాఖపట్నం, ఆగష్టు 10: జనసేన సిద్ధాంతాలను అర్థం చేసుకొని, భవిష్యత్తు తరాలకు అండగా నిలబడాలనే సదుద్దేశంతో పార్టీలోకి వచ్చే ఏ నాయకుడినైనా సాదరంగా ఆహ్వానిస్తామని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. . గురువారం ఉదయం విశాఖపట్నంలో పవన్ కళ్యాణ్ సమక్షంలో మాజీ మంత్రి పడాల అరుణ కుటుంబసమేతంగా జనసేన పార్టీలో చేరారు. అరుణ కి పవన్ కళ్యాణ్ రు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనసేనాని మాట్లాడుతూ, అలాంటి లక్ష్యంతో ముందుకు వచ్చి జనసేన పార్టీలో చేరిన పడాల అరుణ ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని, ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి బలమైన నాయకురాలు రావడంతో పార్టీకి మరింత బలం చేకూరిందని చెప్పారు.

“విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం నుంచి పడాల అరుణ మూడుసార్లు శాసనసభ్యులుగా గెలుపొందారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పని చేశారు. ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు. శాసనసభలో ప్రజా సమస్యలపై నిలదీసిన ఆమె పోరాట స్ఫూర్తి జనసేన పార్టీకి ఎంతో అవసరం. ఏ పదవి ఆశించకుండా భవిష్యత్తు తరాల కోసం జనసేన పార్టీ నాయకులు పడుతున్న కష్టాల చూసి ప్రభావితమై పార్టీలోకి వచ్చానని ఆమె చెప్పడం చాలా ఆనందం కలిగించింది” అన్నారు.

### రాబోయే తరానికి పవన్ కళ్యాణే నాయకుడు : పడాల అరుణ

మాజీ మంత్రి పడాల అరుణ మాట్లాడుతూ “జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాబోయే తరానికి కాబోయే నాయకుడు. వచ్చే తరానికి ఒక అద్భుతమైన మార్గదర్శకం చేయాల్సిన సరికొత్త నాయకుడు పవన్ కళ్యాణ్ .

ఆయన నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను. అవినీతిపై అలుపెరుగని పోరాటం చేస్తూ, అక్రమార్కులను ఎండగడుతూ ఆయన సాగిస్తున్న ప్రయాణంలో నేను భాగస్వామురాలిని కావడం ఆనందంగా ఉంది. పార్టీ ఉన్నతి కోసం సాయశక్తుల పని చేస్తాను. ఓ సోదరుడి నాయకత్వంలో నిస్వార్థంగా పని చేసే కార్యకర్తగా ముందుకు వెళ్తాను” అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ , విశాఖపట్నం, విజయనగరం జిల్లాల నేతలు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ప్రారంభమైన ‘ నా నేల నా దేశం ( మేరీ మాతి మేరా దేశ్)’ కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగష్టు 10:దేశం కోసం ప్రాణాలర్పించిన ధైర్యవంతులకు నివాళులర్పించేందుకు దేశవ్యాప్తంగా “మేరీ మాటీ మేరా దేశ్-మిట్టి కో నమన్, వీరన్ కో వందన్” కార్యక్రమం ఈరోజు ప్రారంబమయింది. ప్రారంభించబడింది. ఈ నెల 30 వరకు కార్యక్రమం అమలు జరుగుతుంది. జాతీయ, రాష్ట్ర, గ్రామ, బ్లాక్ స్థాయిలతో పాటు స్థానిక పట్టణ సంస్థల స్థాయి వరకు కార్యక్రమాలను నిర్వహిస్తారు. స్వాతంత్ర్య సమరయోధులు, భద్రతా దళాలకు నివాళులు అర్పిస్తూ స్మారక ఫలకాలు లేదా శిలాఫలకాలను ఏర్పాటు చేయడం, అలాగే ధైర్యవంతుల త్యాగాలను గౌరవించే పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ, వసుధ వందన్, వీరన్ కా వందన్ వంటి కార్యక్రమాలు ఉంటాయి.

దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం, హైదరాబాద్ ఈరోజు బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మేరి మట్టి మేరా దేశ్ - మిట్టి కో నమన్, వీరన్ కో వందన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్‌పిఎఫ్ చాంద్రాయణగుట్ట అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ ఎకె పాండే, సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ దీపక్, హవల్దార్ శ్రీ వినాయక పాండురంగలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ శ్రీమతి టి.మహేశ్వరి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రముఖులు, విద్యార్థులు మొక్కలు నాటి పంచప్రాణ ప్రతిజ్ఞ చేశారు.




# రైలు భద్రత దిశగా గత 9 ఏళ్లలో చేపట్టిన అవసరమైన చర్యలన్నీ సత్ఫలితాలు ఇచ్చాయి: శ్రీ అర్జున్ ముండా

న్యూఢిల్లీ, ఆగష్టు 10:దేశంలో రైలు భద్రత మెరుగుకు ప్రభుత్వం అనేక కీలక చర్యలు చేపట్టిందని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అర్జున్ ముండా తెలిపారు. దేశానికి జీవనాడివంటి రైల్వేలు ఆర్థిక వ్యవస్థలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని, ప్రజలకు సులభ రవాణా మార్గంగా సేవలు అందిస్తున్నాయని చెప్పారు. రైలు భద్రత కోసం గత 9 ఏళ్లలో ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి ఆయన న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో వివరించారు. రైళ్లతోపాటు ప్రయాణికుల భద్రతకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నదని చెప్పారు. ఈ మేరకు గత 9 సంవత్సరాలలో చేపట్టిన అన్నిరకాల అవసరమైన చర్యలూ సత్ఫలితాలిచ్చాయని ఆయన అన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో, ప్రజలపరంగా పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి అనేక కీలక విస్తరణ ప్రాజెక్టులు చేపట్టిందని మంత్రి చెప్పారు. ఈశాన్య, మధ్య భారత ప్రాంతాలుసహా ఇతర ప్రాంతాల అనుసంధాన ప్రాజెక్టుల పరంగా ప్రభుత్వం అనేక ముఖ్యమైన చర్యలు తీసుకుందని శ్రీ అర్జున్ ముండా అన్నారు.

రైలు ప్రమాదాల సంఖ్యను ప్రస్తావిస్తూ- 2000-01లో దేశవ్యాప్తంగా ప్రమాదాల సంఖ్య 473 కాగా, 2022-23 నాటికి బాగా తగ్గి 48కి పతనమైనట్లు వెల్లడించారు. ఆ మేరకు 2004-14 మధ్యకాలంలో వివిధ కారణాలవల్ల సంభవించిన ప్రమాదాల వార్షిక సగటు 171 కాగా, 2014-23 మధ్యకాలంలో 71కి తగ్గినట్లు ఆయన తెలిపారు. రైల్వే భద్రత పెంపు దిశగా 'రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్' (ఆర్ఆర్ఎస్కె) పేరిట ఐదేళ్ల కాలానికి ముఖ్యమైన నిధిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీనిద్వారా 2017-18లో కీలక భద్రత ఆస్తుల భర్తీ/పునరుద్ధరణ/ఉన్నతీకరణ కోసం రూ.1 లక్ష కోట్లతో మూలనిధిని ఏర్పరచినట్లు పేర్కొన్నారు. 'ఆర్ఆర్ఎస్కె' కింద 2017-18 నుంచి 2021-22 వరకూ రూ.1.80 లక్షల కోట్లు స్థూలంగా ఖర్చుచేసినట్లు వివరించారు.

మానవ వైఫల్యం వల్ల వాటిల్లే ప్రమాదాలను తగ్గించేందుకు 31.05.2023 నాటికి 6,427 స్టేషన్లలో పాయింట్లు-సిగ్నళ్ల కేంద్రీకృత కార్యకలాపాలతో కూడిన ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

లెవల్ క్రాసింగ్ గేట్లవద్ద భద్రత పెంపు నిమిత్తం 31.05.2023నాటికి 11,093 గేట్ల వద్ద 'ఇంటర్‌లాకింగ్ ఆఫ్ లెవల్ క్రాసింగ్ (ఎల్‌సి) గేట్ల'ను అమర్చినట్లు చెప్పారు. మరోవైపు భద్రత పెంచడంలో భాగంగా 31.05.2023 వరకూ 6,377 స్టేషన్లలో ఎలక్ట్రికల్ పద్ధతిలో పట్టాలపై రైళ్ల రద్దీ నిర్ధారణ (ట్రాక్ ఆక్యుపెన్సీ వెరిఫికేషన్) కోసం సంపూర్ణ ట్రాక్ సర్క్యూట్‌ను సమకూర్చినట్లు శ్రీ అర్జున్ ముండా తెలిపారు.

రైళ్లను నడిపే 'లోకో పైలట్ల' అప్రమత్తతకు ప్రాధాన్యమిస్తూ ఇంజన్లలో 'విజిలెన్స్ కంట్రోల్ డివైజ్' (విసిడి) అమర్చినట్లు చెప్పారు. వీటిద్వారా ముప్పు ఏర్పడే పరిస్థితి ఉన్నపుడు లోకో పైలట్లకు సకాలంలో హెచ్చరికలు అందుతాయని, తద్వారా ప్రయాణిక భద్రతకు భరోసా ఉంటుందని పేర్కొన్నారు.

పొగమంచు వంటి వాతావరణ పరిస్థితిలో దృగ్గోచరత తక్కువగా ఉన్నప్పుడు రైళ్లు నడిపే సిబ్బందికి ముందున్న సిగ్నల్ గురించి హెచ్చరించేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు శ్రీ అర్జున్ ముండా చెప్పారు. ఈ మేరకు విద్యుదీకరించబడిన మార్గాల్లో సిగ్నళ్లకు ముందు వెలుతురు పడితే కనిపించే హెచ్చరికలతో రెండు 'ఒహెచ్ఇ' స్తంభాలపై 'రెట్రో-రిఫ్లెక్టివ్ సిగ్మా' బోర్డులు అమర్చినట్లు వివరించారు. భద్రత దిశగా ఇలాంటి చర్యలన్నీ సత్ఫలితాలిచ్చాయని అన్నారు.

సామాన్య ప్రజల భద్రత, రక్షణ కోసం ప్రస్తుత ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో దేశంలో ఆహార, ఇంధన భద్రతసహా ఆర్థిక వ్యవస్థకు రైల్వేల నుంచి ఇతోధిక సహకారం అందుతున్నదని మంత్రి వ్యాఖ్యానించారు.

# 'ఎంపీలాడ్స్' అమలుపై అంచనా

న్యూఢిల్లీ, ఆగష్టు 10:పార్లమెంటు సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం (ఎంపీలాడ్స్) సవరించిన మార్గదర్శకాలు-2023 ప్రకారం ఇకపై ఎంపీలు తమ నియోజకవర్గ పరిధిలో చేయదలచిన పనులను నిర్ణయించుకునే సౌలభ్యం కల్పించబడింది. అయితే, ఆ పనులు విస్తృత సామాజిక ప్రయోజనాలు, విస్తృత ప్రజా శ్రేయస్సుకు దోహదం చేసే శాశ్వత ప్రజా ఆస్తుల కల్పనకు అనుగుణమైనవై ఉండాలి. ఈ మేరకు ఎంపీలాడ్స్ మార్గదర్శకాలు-2023 అనుబంధం-ఎఎఎలోని సూచనాత్మక జాబితాలో పొందుపరచని ప్రజా ప్రయోజన పనులను, అధ్యాయం -5లో సూచించిన విధానంతోపాటు పథకం సూత్రాలన్నిటికీ లోబడి ఎంపీల సిఫారసుపై ఆ జాబితాకు జోడించవచ్చు.

ఇకపై పార్లమెంటు సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం (ఎంపీలాడ్స్) అమలును ప్రభుత్వం అంచనా వేస్తుంది.

ఈ పథకం అమలుపై చివరగా 2021లో అంచనాలు తీయబడ్డాయి. ఈ వేరకు మంత్రిత్వ శాఖ 01-04-2014 నుంచి 31-03-2019 వరకు దేశంలోని 216 జిల్లాల్లో ఈ పథకం కింద సృష్టించిన పనులపై తృతీయ పక్షంతో మూల్యాంకనం నిర్వహించింది.

మూల్యాంకనం అనంతరం తుది నివేదికలో సూచించిన సిఫారసులు ఆచరణీయమైనవిగా, గుర్తించి, వాటిని పథకం లక్ష్యాలకు అనుగుణంగా సరిదిద్ది, తాజాగా సవరించిన ఎంపీలాడ్స్ మార్గదర్శకాలు-2023లో పొందుపరచబడ్డాయి.

కేంద్ర గణాంక-కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖ (ఇన్‌చార్జి), ప్రణాళిక మంత్రిత్వ శాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖల సహాయ మంత్రి శ్రీ రావు ఇంద్రజిత్ సింగ్ ఇవాళ లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని వెల్లడించారు.

# వ్యవసాయ గణన 2021-22 ఆధారంగా అన్నదాతలకు సంక్షేమ పథకాల లబ్ది చేకూరుతుంది జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, ఆగష్టు 10:(నేటినిజం ప్రతినిధి):వ్యవసాయ గణన సజావుగా నిర్వహించాలని వ్యవసాయ విస్తరణాధికారులు, వ్యవసాయాధికారులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ గణన 2021-22 పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు.

ఈ నెల 31 వరకు వ్యవసాయ గణన పూర్తి చేయాలని సూచించారు. మొదటిసారిగా సాంకేతికతను వినియోగించి ఖచ్చితమైన సమాచారం సేకరించేందుకు జిల్లా ప్రణాళిక, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సర్వే చేపట్టాలన్నారు. ఏ.ఈ.ఓ.లు క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన వివరాలు సేకరించాలని సూచించారు.

ధరణి పోర్టల్ ఆధారంగా రైతుల సమగ్ర సమాచారం సేకరించాలని తెలిపారు. రైతుల జీవన స్థితిగతులు, సాగు పంటల స్వరూప స్వభావాన్ని వ్యవసాయ గణన ద్వారా తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అగ్రి సెన్సెస్ పేరిట ప్రత్యేకంగా మొబైల్ యాప్ ను రూపొందించారని, దానిని ఏ.ఈ.ఓ.లు డౌన్ లోడ్ చేసుకొని గణన పూర్తి చేయాలన్నారు.

మొదటి దశలో ధరణి పోర్టల్ ఆధారంగా రైతు పేరు, సామజిక స్థితి, భూ విస్తీర్ణ వివరాలు, వ్యక్తిగత సాగు, ఉమ్మడి సాగు, పురుషులు, మహిళా రైతులు ఇలా అన్ని వివరాలు యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. రెండవ దశలో ప్రణాళిక శాఖ నిర్దేశించిన టి.ఆర్. ఏ.ఎస్. (టైమ్ లీ రిపోర్టెడ్ అగ్రి స్టాటిస్టిక్స్ ) గ్రామాల్లో 20 శాతం రైతుల స్థితిగతులను నమోదు చేస్తారని తెలిపారు.

మూడవ దశలో పంటల సాగుకు చేస్తున్న వ్యయం, వినియోగిస్తున్న యంత్ర పరికరాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఈ సమాచారం ఆధారంగా అన్నదాతలకు సంక్షేమ పథకాలతో పాటు ఇతరత్రా కార్యక్రమాలు అమలు చేసుకునేందుకు గణన దోహదపడుతుందన్నారు. రైతుల ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకొని వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించే వీలుంటుందని పేర్కొన్నారు. మూడు దశలలో గణన చేయవలసిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ఏఈఓ లకు వివరించారు. అంతకు ముందు అధికారులతో కలిసి వ్యవసాయ గణన 2021-22 బుక్లెట్ ను విడుదల చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర గణాంక శాఖ సంచాలకులు దయానందం , గణాంక శాఖ ఎక్సగ్జిక్యూటివ్ అధికారి రామకృష్ణ , జిల్లా ముఖ్య ప్రణాళిఖాధికారి కృష్ణయ్య , జిల్లా వ్యవసాయాధికారి గోవింద్, స్టాస్టికల్ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యయసాయ అధికారులు, ఏ.ఈ.ఓ.లు, మండల గణాంకాధికారులు పాల్గొన్నారు

# గ్రామ సేవకులను ప్రభుత్వ ఉద్యోగులుగా కల్పించిన ఘనత కెసిఆర్ దే - మంత్రి నిరంజన్ రెడ్డి



మహబూబ్‌నగర్, ఆగష్టు 10:భూస్వామ్య వ్యవస్థలో ఉన్న గ్రామ సేవకులు అనే అభ్యంతరకర పదాన్ని తొలగించి ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకం కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఏడాది పాటు రాష్ట్రంలోని భూరికార్డులను శుద్ధి చేసి రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేసిన తర్వాత గ్రామ సేవకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వివిధ శాఖలకు కేటాయించడం జరిగిందని చెప్పారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆయా శాఖలకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసే ప్రక్రియ మొదలు కాగానే వనపర్తి జిల్లాలో సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియామక ఉత్తర్వుల జారీ ప్రక్రియకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై వీఆర్ఏలకు నియామక ఉత్తర్వులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు, మరెన్నో అవమానాలు బాధలు అనుభవించి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని అది ఇలాంటి చారిత్రక రోజు కోసవేనని అభివర్ణించారు. వీఆర్ఏలను ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించడం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయమని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 23 వేల మంది వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి శాఖలను కేటాయించి నియామక పత్రాలు అందజేశామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డిఓ పద్మావతి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పట్టణంలో ఎన్ఐఏ అధికారులు సోదాల కలకలం

కరీంనగర్ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కరీంనగర్ పట్టణంలో ఎన్ఐఏ అధికారులు సోదాలు కలకలం సృష్టించాయి. హుస్సేనీపురలో ఉంటుంటున్న నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా చెందిన ఓ కీలక నేత ఇంట్లో గురువారం ఉదయం నుంచి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలో ఎన్ఐఏతోపాటు, స్థానిక పోలీసులు కూడా పాల్గొన్నారు.ఉదయం నుంచి సుమారు ఐదు గంటలుగా ఈ సోదాలు కొనసాగుతున్నాయి. పలు కీలక డ్యాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల సమయంలో ఆ ఇంట్లో లేరని తెలుస్తున్నది. విదేశాల్లో ఉంటున్నట్లు అధికారులు గుర్తించారు. హుస్సేనీపురతోపాటు కార్ఖానాగడ్డ, నాకా చౌరస్తాలోని పలు ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు.

# వెనుకబడిన తరగతులకు మెదక్ నియోజకవర్గంలో చెక్‌లను పంపిణీ చేసిన పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్, ఆగష్టు 10:(నేటినిజం ప్రతినిధి): వెనుకబడిన తరగతుల కు మెదక్ నియోజక వర్గం లో 274 మందికి చెక్ లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా , మెదక్ నియోజక వర్గ శాసన సభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డి కలిసి పంపిణి చేశారు . కలెక్టరేట్ ప్రాగణంలో గురువారం మెదక్ నియోజక వర్గం లో ని మెదక్ అర్బన్, మెదక్ రురల్ , పాపన్నపేట,నిజాంపేట్ రామాయంపేట్ , రామాయంపేట అర్బన్, శంకరంపేట్ (ఖీ ) చెందిన లబ్దిదారులకు చెక్ లపంపిణీ కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కు చెందిన 16 కులాల వారు చేస్తున్న వృత్తిని అభివృద్ధి పరుచుకోవాలని తెలిపారు . ప్రభుత్వం కులవృతుల ను ప్రోత్సహించడానికి ఒక లక్ష రూపాయల చొప్పున 274 మందికి చెక్ లను పంపిణి చేస్తున్నామని అన్నారు . ప్రతి ఒక్కరు భవన నిర్మాణ , ఇతర నిర్మాణ కార్మికులు , కార్మిక శాఖ చట్టాల గురించితెలుసుకోవాలన్నారు. భవన నిర్మాణ, ఇతర రంగ కార్మికులు బాఅ లేబర్ కార్డు కలిగివుండాలి వారికీ ఉచితంగా ఆధునిక వైద్యము , వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని అన్నారు. బాఅ లేబర్ కార్మికులే కాకుండా ఇతర రంగంలోని కార్మికులు బాఅ కార్డును పొందవచ్చని అన్నారు . వివరాలకు కార్మిక శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. మెదక్ శాసన సభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు వృత్తి నైపుణ్యతాను పెంచుకోవడానికి ఒక లక్ష రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు . గత ప్రభుత్వాలు మన అభివృద్ధి పట్టించుకోలేదని , అభివృధే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పతకాలు పేదవారి అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు ప్రతి చినుకును ఒడిసి పట్టేవిధంగా కాళేశ్వరం ప్రాజెట్ కట్టి , నిజాం సాగర్ వరకు నీటిని తీసుకొచ్చి , రైతులకు 24 గంటల కరెంట్ ఉచితంగా ఇచ్చి , మూడు పంటలు పండేవిధంగా, ప్రణాళికా బద్దంగా ముఖ్య మంత్రి కెసిఆర్ గారి ఆలోచనతో ప్రగతి పదంలో ముందున్నామని అన్నారు. రాష్ట్రప్రభుత్వం విద్య ,వైద్య రంగంలో కృషిచేసి అనేక రెసిడెన్సియల్ స్కూల్స్ , వైద్య కళాశాలలను ఏర్పాటు చేసి పేదవారికి విద్య, వైద్యం అందిస్తుందని తెలిపారు . వైద్య , ఆర్థిక శాఖ మాత్యులు హరీష్ రావు చొరవతో వెనుకబడినతరగతుల వారికీ చెక్ లపంపిణీ క్రార్యక్రమము ఏర్పాటు చేసుకున్నామని అన్నారు . వృత్తి నైపుణ్యం ఆధునిక సాంకేతిక వరిగణంతో వ్యాపారాన్ని పెంచుకోవాలని అన్నారు. ప్రతినెలా 18 ఎంపిక జరుగుతుందని ప్రతిగ్రామం రేషియో ప్రకారం ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఇది ప్రారంభం మాత్రమే ఈ పథకం నిరంతరప్రక్రియ గా సాగుతుందని తెలిపారు . ఈ నియోజక వర్గం క్రింద గృహలక్ష్మి పథకూ క్రింద 2500 ఇండ్లు కట్టడం జరిగిందని ,ఇంకా 3 వేల ఇండ్లు ఇచ్చే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు . ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య , అదనపు కలెక్టర్ రమేష్ , మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ , మున్సిపల్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, వెనుకబడినతరగతుల సంక్షేమ అధికారి శంకర్, ఖంఆూ చైర్మన్లు , జడ్పీటీసీ లు, ఎంపీపీలు , ఎంపీటీసీలు , సంబంధిత శాఖ ల అధికారులు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# గృహలక్ష్మి పథకం నిరంతర పథకంగా మార్చాలి

## - జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్

హైదరాబాద్ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );గృహలక్ష్మి పథకం నిరంతర పథకంగా మార్చాలని, దీనిని నిరంతరంగ ఈ ప్రక్రియ కొనసాగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ డిమాండ్ చేసారు. రాష్ట్రం లో లక్షల మంది నిరుపేదలు సరైన గూడు లేక ఎండకు వానలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీసీలకు లక్ష రూపాయలు ఇస్తంటివి అది కూడా నామ మాత్రం అయిపోయిందని, రాష్ట్ర వ్యాప్తంగా 4 శాతం ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చి చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు.అందుకే గృహలక్ష్మి పథకం నిరంతరం పథకంలో మార్చాలన్నారు.- వైన్ షాప్ టెండర్లకు మాత్రం 15 రోజుల గడువు.. గృహలక్ష్మి పథకం మాత్రం ప్రభుత్వం నాలుగు రోజులు గడువు ఇవ్వడం సిగ్గుచేటన్నారు.గురువారం మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టి నాలుగు రోజులు గడువు ఇవ్వడం సిగ్గు చేటు అని,అలాగె పథకం గడువు పెంచాలని డిమాండ్ చేసారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దరఖాస్తు ఈ నెల 10 వ తేదీ వరకే ఇవ్వడం సరికాదు,గడువు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. రాష్ట్రం లో లక్షల మంది నిరుపేదలు సరైన గూడు లేక ఎండకు వానలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చినాక రాష్ట్రం లో ప్రతి పేద వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కట్టిస్తామని చెప్పి 10 సంవత్సరాలు గడిచింది. రాష్ట్ర వ్యాప్తంగా 4 శాతం ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చి చేతులు దులుపుకొని. ఇప్పుడు గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టి నాలుగు రోజులు గడువు ఇవ్వడం సిగ్గు చేటూ అని అన్నారు. నిజంగా ప్రభుత్వానికీ చిత్త శుద్ధి ఉంటే ఇళ్ళు లేని ప్రతి పేదవారు ఇళ్ళు నిర్మించుకునేందుకు నిరంతర ప్రక్రియ గా ఈ పథకాన్ని కొనసాగించాలని తట్టే మహేష్ డిమాండ్ చేసారు.

# భవన నిర్మాణ పనులను పరిశీలించిన ప్రిన్సిపల్ లిల్లీ మేరి

సిద్దిపేట ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: సిద్దిపేట పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను ప్రిన్సిపల్ లిల్లీ మేరి నేడు పరిశీలించారు.పనులను వేగవంతం చేసి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ప్రిన్సిపల్ లిల్లీ మేరి సూచించారు. ఆమె వెంట అసిస్టెంట్ ప్రొఫెసర్ కమలాదేవి, ఉమామహేశ్వరి, కళాశాల లెక్చరర్స్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలురు , బాలికల కోసం మాదకద్రవ్యాల పునరావాస కేంద్రాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 10:ఎన్ ఎ పి డి డి ఆర్ (నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ రిడక్షన్) పథకం కింద, మాదకద్రవ్యాల వ్యసనపరుల చికిత్స పునరావాసం కోసం మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు / ఎన్ జి ఒ లకు నిధులను అందిస్తుంది. కౌన్సెలింగ్/డీ అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం , జైళ్లు, జూవెనల్ హోమ్ లు వంటి మూతబడిన ప్రదేశాలలో అవసరం ఉన్న మహిళలు, పిల్లలు మొదలైన మత్తు పదార్థాల బానిసల కోసం, సంరక్షణ, రక్షణ/చట్టం లేదా మరేదైనా ఇతరత్రా అవసరం ఉన్న మహిళలు ,పిల్లల వంటి ప్రత్యేక సమూహాల కోసం కౌన్సెలింగ్/డీ అడిక్షన్ సౌకర్యాలు కల్పించడం పథకం మార్గదర్శకాలలో ఉన్నాయి. మంత్రిత్వ శాఖ లేదా ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలతో కలసి వివిధ సంస్థలు / ప్రభుత్వ శాఖల ద్వారా ఈ మార్గదర్శకాలు అమలు జరుగుతాయి.

మహిళలు, పిల్లల కోసం చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలను ఎప్పటికప్పుడు కోరుతున్నారు. ప్రస్తుతం పిల్లలకు చికిత్స సౌకర్యాలు కల్పించే ఐ ఆర్ సి ఎ లేదు. ఏదేమైనా, సామాజిక న్యాయం ,సాధికారత విభాగం 340 ఇంటిగ్రేటెడ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఫర్ అడిక్ట్స్ (ఐ ఆర్ సి ఎ) నిర్వహణ లో ఎన్ జి ఒ లకు మద్దతు ఇస్తోంది, ఇవి మగ ఆడ వ్యసనపరులకు కౌన్సెలింగ్ చికిత్సను అందిస్తాయి.

కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి ఎ.నారాయణస్వామి రాజ్యసభ లో ఒక లిఖితపూర్వక సమాధానం లో ఈ వివరాలు తెలిపారు.

# మహారాష్ట్రలోని మెసర్స్ నోకార్క్ రోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు టీడీబీ - డి ఎస్ టి మద్దతు



న్యూఢిల్లీ, ఆగష్టు 10:85 శాతానికి పైగా వైద్య పరికరాలు దిగుమతి అవుతున్న దేశంలో, దేశీయంగా అభివృద్ధి చేసిన ఉత్పత్తుల వైపు మొగ్గు చూపడం ఎప్పుడూ అంత క్లిష్టమైనది కాదు. భారత ప్రభుత్వం తన "మేకిన్ ఇండియా" చొరవ, ఆరోగ్య సంరక్షణతో సహా అన్ని రంగాలలో డిజిటలైజేషన్ పై పునరుద్ధరించిన దృష్టి, దేశీయ ఆవిష్కరణల కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను నడిపిస్తోంది.

ఈ జాతీయ ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తూ, టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డు (టిడిబి) డిజిటల్ ఎనేబుల్డ్ అడ్వాన్స్డ్ యూనివర్సల్ ఐసియు వెంటిలేటర్ల వాణిజ్యీకరణకు అంకితమైన మెసర్స్ నోకార్క్ రోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మహారాష్ట్రతో ఒప్పందం కుదుర్చుకుంది. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.7.89 కోట్లలో రూ.3.94 కోట్ల మద్దతును బోర్డు ప్రకటించింది. కాన్పూర్ లోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన స్టార్టప్ ఇంక్యుబేషన్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ లో ఇంక్యుబేషన్ చేసిన మెసర్స్ నోకార్క్ స్వదేశీ పరిజ్ఞానంతో ఇన్నోవేషన్ స్ఫూర్తిని చాటుతోంది.

ఈ మొత్తం సాంకేతిక పరిజ్ఞానాన్ని నోకార్క్ దేశీయంగా అభివృద్ధి చేసింది, వెంటిలేటర్ ప్రతి భాగానికి అనేక పేటెంట్లు దాఖలు అయ్యాయి. కోవిడ్-19 మహమ్మారి సమయంలో కంపెనీ ఎంట్రీ లెవల్ వెంటిలేటర్- వి 310 కీలక పాత్ర పోషించింది, ఇది భారతదేశం అంతటా వివిధ ఆసుపత్రులలో ఏర్పాటయింది. అక్కడ ఇది ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషించింది.ఈ విజయం ఆధారంగా నోకార్క్ ఇప్పుడు స్మార్ట్ వెంటిలేటర్ అయిన నోకార్క్ వి730ఐని విడుదల చేస్తోంది. వి730 ఐ -జి ఎస్ ఎం , వై ఫై , ఎల్ ఎ ఎన్ ద్వారా క్లౌడ్ కు అంతరాయం లేని కనెక్టివిటీని అనుమతిస్తుంది, వైద్యులు,ఇంటెన్సివ్ కేర్ నిపుణులు నోకార్క్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ పై రోగి డేటాను రిమోట్ గా పర్యవేక్షించడానికి అనుమతిస్తుంది. ఆసుపత్రులు తమ ఐసియు డేటా వర్క్‌ఫ్లోలను డిజిటలైజ్ చేయడానికి వీలు కల్పిస్తుంది. వైద్య పరికరాల రంగంలో స్వావలంబన భారతాన్ని నిర్మించాలన్న ప్రభుత్వ ప్రయత్నానికి అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా నోకార్క్ ప్రమోటర్లు శ్రీ నిఖిల్ కురేలే, శ్రీ హర్షిత్ రాథోడ్ మాట్లాడుతూ, టిడిబి నుండి మద్దతు, సహాయం భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగం అంతటా సాంకేతిక స్వదేశీకరణ అన్వేషణలో కంపెనీని ముందుకు నడిపిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలకు నోకార్క్ ప్రయత్నాలు గణనీయంగా దోహదం చేస్తాయని, వైద్య సాంకేతిక రంగంలో ఆవిష్కరణలు, స్వావలంబనకు ఒక ఉదాహరణగా నిలుస్తాయని వారు చెప్పారు.

టిడిబి కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ పాఠక్ మాట్లాడుతూ, "అధునాతన వైద్య సాంకేతికతలో నోకార్క్ ఆవిష్కరణలు దేశీయ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల అవసరాలను తీర్చే అధునాతన పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో భారతదేశ సామర్థ్యాలకు నిదర్శనం. మెసర్స్ నోకార్క్ డిజిటల్ ఎనేబుల్డ్ అడ్వాన్స్డ్ యూనివర్సల్ ఐసియు వెంటిలేటర్లను వాణిజ్యీకరించడంపై దృష్టి పెడుతుంది, ఇవి క్రిటికల్ కేర్ లో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తాయని భావిస్తున్నారు. ఎగుమతి మార్కెట్లలో కూడా అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్న భారతదేశంలో తయారైన డిజిటల్ ఆధారిత ఆరోగ్య సంరక్షణ పరికరాల సాకారానికి పుణెలోని కంపెనీ తయారీ కేంద్రం ఒక చిహ్నం.


ముివ్వా పద్మావతి రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవం

12.08.2023.,5.00pm

Muvva Padmavathi Rangaiah Foundation

సుందరయ్య విజ్ఞాన కేంద్రం,హైదరాబాద్

ముివ్వా పద్మావతి రంగయ్య పురస్కార గ్రహీతలు

2021 శ్రీ ఖాదర్ మొహియుద్దీన్

2022 శ్రీ కె.శ్రీనివాస్

ఆవంత్స సోమసుందర్ పురస్కార గ్రహీత శ్రీ కె.ఆనందాచారి

నవ స్వరాంజలి పురస్కారం::2022

శ్రీ సుంకర గోపాల్,శ్రీమతి ఎస్.లహరి,శ్రీ గూండ్ల వెంకట నారాయణ, శ్రీమతి లావణ్య సై దీశ్వర్ ,శ్రీమతి స్ఫూర్తి కందివనం, శ్రీయస్.విద్యాసాగర్,శ్రీమతి రూప రుక్మిణి,శ్రీ మహ్మద్ గౌస్, కుమారి షేక్ రిజ్వాన

4 పుస్తకాల ఆవిష్కరణ



కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి లక్కూరు ఆనంద శాంత సుందరి

అనితరుడు సంపాదకులు

ఖాదర్ మొహియుద్దీన్, సీతారాం,ప్రసేన్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, అనిల్ డ్యాని.


# అగ్రరాజ్యం అమెరికాలో కలకలం రేపుతోన్న కరోనా వైరస్ కొత్త వేరియంట్

న్యూ డిల్లీ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అగ్రరాజ్యం అమెరికా లో కరోనా వైరస్ కొత్త వేరియంట్ ఇప్పుడు కలకలం రేపుతోంది. ఇటీవలే పుట్టుకొచ్చిన ఈజీ. 5 (ఇఉ.5) వేరియంట్ ప్రస్తుతం దేశంలో 17 శాతం కొత్త కరోనా వైరస్ కేసులకు కారణమవుతోందని అమెరికా అంటువ్యాధుల నియంత్రణ సంస్థ వెల్లడించింది. ఈ కొత్త రకం వేరియంట్ ఒమిక్రాన్ జాతికి చెందిన ఎక్స్‌బీబీ 1.9.2 (చీఃః.1.9.2) రికాంబినెంట్ వైరస్ నుంచి పుట్టుకొచ్చిందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఎక్స్‌బీబీ 1.9.2 స్ట్రెయిన్‌తో పోలిస్తే ఈజీ.5లోని స్పైక్ ప్రోటీన్‌లో ఒక జన్యుమార్పు (మ్యూటేషన్) అదనంగా ఉందని గుర్తించినట్లు చెప్పారు. ఈ కొత్త మ్యూటేషన్ గతంలో ఇతర కరోనా వేరియంట్లలో కూడా గుర్తించామని వారు వెల్లడించారు. ఈజీ.5 కాకుండా ఎరిస్ (ఇతీతిఇ) లేదా ఈజీ.5.1 (ఇఉ.5.1) అని పిలవబడే మరో కొత్త వేరియంట్ కూడా ప్రస్తుతం వేగంగా వ్యాపిస్తోంది.

కొవిడ్-19 (అనీలతిట-19)లో ఒమిక్రాన్ రకం నుంచి వచ్చిన ఈజీ.5.1 (ఇఉ.5.1) ప్రస్తుతం బ్రిటన్ (ఐఐ)ని వణికిస్తోంది. ఈ కొత్త వేరియంట్ ప్రస్తుతం ఆ దేశంలో వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లు అక్కడి ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. దేశంలో నమోదవుతున్న కరోనా కేసుల్లో దీని వాటా 14.6 శాతంగా ఉందన్నారు. బ్రిటన్ ను భయపెట్టిస్తున్న కొత్త వేరియంట్ భారత్ లో కూడా విజృంభిస్తోంది. యూకేలో విస్తృతంగా వ్యాపిస్తున్న ఎరిస్ అని పిలిచే ఈ వేరియంట్ కేసులు మహారాష్ట్రలో కూడా గణనీయంగా పెరుగుతున్నాయి.

## ఇవీ లక్షణాలు :

ఒమిక్రాన్ వేరియంట్ కొన్ని జన్యు మార్పులు సంతరించుకోవడం ద్వారా ఈ న్యూ వేరియంట్ ఉత్పన్నమైందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఒమిక్రాన్ వేరియంట్ సోకిన వారిలో కనిపించిన వ్యాధి లక్షణాలే.. ఇంచుమించుగా ఈ కొత్త వేరియంట్ సంక్రమించిన వారిలో కూడా కనిపిస్తున్నాయని తెలిపారు. సాధారణంగా ఒమిక్రాన్ వేరియంట్ సోకిన వారిలో ముక్కు కారడం, తీవ్రమైన తల నొప్పి, గొంతు నొప్పి, తుమ్ములు, ఆయాసం లాంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయని, కొత్త వేరియంట్ ఎరిస్ సోకిన వారిలో ఈ లక్షణాలే కామన్‌గా ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు.

# సామాజిక భద్రతా పథకాలకు గ్రాంట్లు

న్యూఢిల్లీ, ఆగష్టు 10:కేంద్ర ప్రభుత్వ సహకారంతో దేశంలోని అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం సామాజిక న్యాయం, సాధికారత శాఖ అనేక పథకాలను అమలు చేస్తోంది. ప్రధాన పథకాల వారీగా నిధుల కేటాయింపు/వినియోగం వివరాలు అనుబంధంలో ఇవ్వబడ్డాయి.

పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి, జిల్లా అధికారులతో తప్పనిసరి వార్షిక తనిఖీలు, ప్రోగ్రామ్ మానిటరింగ్ యూనిట్ (పిఎంయు) ద్వారా పర్యవేక్షణ, మల్టీడిసిప్లినరీ స్టేట్ లెవల్ గ్రాంట్-ఇన్-ఎయిడ్ కమిటీ ద్వారా ప్రతిపాదనల పరిశీలన, ఆడిటెడ్ స్టేట్మెంట్ ఆఫ్ అకౌంట్స్ , యుటిలైజేషన్ సర్టిఫికేట్ ను తప్పనిసరిగా సమర్పించడం, జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి , క్షేత్ర సందర్శనలు నిర్వహించడం ద్వారా క్రమానుగత సమీక్ష వంటి అనేక చర్యలను ప్రభుత్వం చేపట్టింది. ః

థర్డ్ పార్టీ మూల్యాంకన అధ్యయనాల ద్వారా పథకాల అమలుపై కూడా డిపార్ట్మెంట్ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తుంది.

# 'నేషనల్ మల్టీ స్టేట్ ఎక్స్‌పోర్ట్ కోఆపరేటివ్ సొసైటీ' వల్ల ప్రయోజనాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 10:'మల్టీ-స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ (ఎంఎస్‌సీఎస్) చట్టం'-2002 ప్రకారం, భారత ప్రభుత్వం 'నేషనల్ కోఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్'ను (ఎన్‌సీఈఎల్) ఏర్పాటు చేసింది. చిన్న స్థాయి, పెద్ద స్థాయి అనే తేడా లేకుండా, ఎగుమతులు చేసే ఆసక్తి ఉన్న ప్రతి సహకార సంఘానికి ఈ సొసైటీలో సభ్యత్వం పొందడానికి అర్హత లభిస్తుంది. విదేశీ మార్కెట్లను కూడా వినియోగించుకునేలా, భారతీయ సహకార రంగంలోని మిగుళ్లను ఎగుమతి చేయడంపై ఈ సొసైటీ దృష్టి పెడుతుంది. తద్వారా, ప్రపంచవ్యాప్తంగా భారతీయ సహకార ఉత్పత్తులు, సేవలకు డిమాండ్ పెరుగుతుంది, వాటికి సాధ్యమైనంత ఉత్తమ ధరలు లభిస్తాయి. సేకరణ, నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్, బ్రాండింగ్, లేబులింగ్, ప్యాకేజింగ్, ధృవీకరణ, పరిశోధన ఉ అభివృద్ధి వంటి కార్యకలాపాల ద్వారా ఇది ఎగుమతులను ప్రోత్సహిస్తుంది. సహకార సంఘాలు ఉత్పత్తి చేసే అన్ని రకాల వస్తువులు, సేవల వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తుంది. సహకార సంఘాలకు రుణాలు, సాంకేతికత, శిక్షణ, సామర్థ్యం పెంపు, మార్కెట్ నిఘా వ్యవస్థను అభివృద్ధి చేయడం ఉ నిర్వహించడం సహా ఎగుమతులను పెంచే వివిధ కార్యకలాపాలను చేపట్టడంలో కూడా సహాయం చేస్తుంది. 'హోల్ ఆఫ్ గవర్నమెంట్ అప్రోచ్' ద్వారా, భారత ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు/విభాగాలకు చెందిన వివిధ ఎగుమతి సంబంధిత పథకాలు, విధానాల ప్రయోజనాలను పొందడంలో ఈ సొసైటీ సహకార సంస్థలకు సాయం చేస్తుంది. సహకార రంగంలోని మిగులు వస్తువులు ఉ సేవల ఎగుమతులను పెంచడంలో సహాయం చేయడం ద్వారా "భారత్‌లో తయారీ''ని ప్రోత్సహిస్తుంది, "ఆత్మనిర్భర్ భారత్"కు సాయం చేస్తుంది. సహకార సంఘాల సమ్మిళిత వృద్ధి నమూనా ద్వారా "సహకార్-సే-సమృద్ధి" లక్ష్యాన్ని సాధించడంలోనూ తోడ్పడుతుంది. తద్వారా, దిగుమతి చేసుకునే వస్తువులు, సేవల ఎగుమతి ద్వారా మెరుగైన ధరలు పొందడంతో పాటు ఉ ఉత్పత్తి చేసిన మిగుళ్ల నుంచి వచ్చే డివిడెండ్ల ద్వారా కూడా ఈ సొసైటీలోని సభ్య సంఘాలు ప్రయోజనం పొందుతాయి.

కేంద్ర మంత్రివర్గం ఆమోదంతో, 'మల్టీ-స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ చట్టం'-2002 ప్రకారం, 'నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్' (ఎన్‌సీఓఎల్), 'భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్'ను (బీబీఎస్ఎస్ఎల్) కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ఈ సంఘాల లక్ష్యం. సహకార సంఘాల నెట్‌వర్క్ ద్వారా దేశంలో నాణ్యమైన, ధృవీకరణ పొందిన విత్తనాల వినియోగాన్ని పెంచుతాయి.

సహకార సంఘాల ద్వారా నాణ్యమైన విత్తనాల ఉత్పత్తిని పెంచేందుకు 'భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్' సాయం చేస్తుంది. విత్తనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది, వ్యవసాయ ఉత్పత్తిని పెంచుతుంది, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం అందిస్తుంది. ప్రాథమిక స్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు అన్ని సహకార సంఘాలు దీనిలో సభ్యత్వం తీసుకోవచ్చు. మూడు దశల్లో విత్తనాల ఉత్పత్తి, పరీక్ష, ధృవీకరణ, సేకరణ, శుద్ధి, నిల్వ, బ్రాండింగ్, లేబులింగ్, ప్యాకేజింగ్‌పై సొసైటీ దృష్టి పెడుతుంది. ఇందుకోసం వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన వివిధ పథకాలు, విధానాలను ఉపయోగించుకుంటుంది. "సహకార్-సే-సమృద్ధి" లక్ష్యాన్ని సాధించడంలోనూ ఇది సాయపడుతుంది. ఇక్కడ కూడా మెరుగైన ధరలు పొందడం ద్వారా ఉ మిగుళ్ల నుంచి వచ్చే డివిడెండ్ల ద్వారా సభ్య సంస్థలు ప్రయోజనం పొందుతాయి.

కేంద్ర సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ఇవాళ రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ విషయాన్ని తెలిపారు.

# మాస్టర్ ప్లాన్ పేరిట కోట్ల కుంభకోణానికి పాల్పడ్డ బీఆర్ఎస్.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి



ఆదిలాబాద్, ఆగష్టు 10:నిర్మల్ పట్టణంలో కొత్త మాస్టర్ ప్లాన్ పేరిట అధికార పార్టీ నేతలు భారీ కుంభకోణానికి పాల్పడ్డారని బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం నిర్మల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆరోపించారు. గ్రీన్ జోన్ లో ఉన్న పంట పొలాలను ఇండస్ట్రియల్ జోన్ లోకి మార్చి రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే ఇండస్ట్రియల్ జోన్ లో ఉన్న సోఫినగర్ ప్రాంతాన్ని కమర్షియల్ రెసిడెన్షియల్ జోన్ గా మార్చి అక్కడ అధికార పార్టీ నేతలు ముందు కొన్న భూముల విలువలు అమాంతం పెంచుకొని కార్పొరేట్ సంస్థలకు అమ్ముకొని కోట్లు గడిస్తూ నిర్మల్ పట్టణ ప్రజలను నిండా ముంచుతున్నారని ధ్వజమెత్తారు. ఇండస్ట్రియల్ జోన్ లో ఉన్న భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి మాస్టర్ ప్లాన్ లో ఆ భూములను కమర్షియల్ రెసిడెన్షియల్ జోన్ గా మార్చి భారీ స్కాంకు తెరలేపారన్నారు. ఇండస్ట్రియల్ జోన్ ను కమర్షియల్ రెసిడెన్షియల్ జోన్ గా మార్చాలంటే వాటికి కొన్ని పరిమితులు, కొన్ని నియమ నిబంధనలు ఉంటాయని, వాటన్నింటినీ తుంగలో తొక్కి ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పెద్దలే భారీ కుంభకోణానికి పాల్పడ్డారన్నారు.

గతంలో ఇచ్చిన మాస్టర్ ప్లాన్ కు పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు వినిపించిన రైతులు, స్థానిక ప్రజలను మభ్య పెట్టి, ఇంద్రకరణ్ రెడ్డి ఆ మాస్టర్ ప్లాన్ ను రద్దు చేస్తున్నామని ప్రకటించి తిరిగి అదే తరహాలో మళ్లీ కొత్త మాస్టర్ ప్లాన్ ను రూపొందించడం సరికాదని హెచ్చరించారు. గ్రీన్ జోన్ లో చెరువులు, పంట పొలాలు, చెట్లు ఉన్నాయి.. వాటిని పూర్తిగా ఇండస్ట్రియల్ జోన్ పరిధిలోకి తేవడంతో రైతులకు నష్టం వాటిల్లుతుం దన్నారు. ఈ కొత్త మాస్టర్ ప్లాన్ వలన రైతులు అనేక మంది స్థానిక ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని, వారి పక్షాన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం చేపడతామని తెలిపారు. నిర్మల్ ప్రజలకు భారతీయ జనతా పార్టీ పూర్తిగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అయ్యన్న గారి భూమయ్య, రావుల రాంనాథ్, మల్లికార్జున్ రెడ్డి, సామ రాజేశ్వర్ రెడ్డి, మెడిసెమ్మ రాజు, కమల్ నయన్, సాదం అరవింద్, భూపతి రెడ్డి, వొడిసెల అర్జున్, నాయుడి మురళి, గాదె విలాస్,శ్రీరామోజు నరేష్, ప్రజౌత్ రావ్, భారత్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెలికమ్యూనికేషన్ (బ్రాడ్‌కాస్టింగ్ మరియు కేబుల్) సర్వీసెస్ ఇంటర్‌కనెక్షన్ 4ఏ నిబంధనల ప్రకారం షరతులతో కూడిన యాక్సెస్ సిస్టమ్ మరియు సబ్‌స్క్రైబర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లను అమలు

న్యూఢిల్లీ, ఆగష్టు 10:టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) టెలికమ్యూనికేషన్ (బ్రాడ్‌కాస్టింగ్ మరియు కేబుల్) సర్వీసెస్ ఇంటర్‌కనెక్షన్ (అడ్రస్సబుల్ సిస్టమ్స్) (మూడవ సవరణ) నిబంధనలు, 2021 (1 ఆఫ్ 2021)ని 11 జూన్ 2021న తెలియజేసింది. ఇది సిఏఎస్ ఉ ఎస్ఎంఎస్ టెక్నికల్ సమ్మతి కోసం ఒక ఫ్రేమ్‌వర్క్ కోసం అందిస్తుంది. పేర్కొన్న ఫ్రేమ్‌వర్క్ ఇంటర్‌కనెక్షన్ రెగ్యులేషన్స్, 2017లో షెడ్యూల్ 9గా పొందుపరచబడింది.

సవరించిన ఇంటర్‌కనెక్షన్ రెగ్యులేషన్స్, 2017 సిఏఎస్ మరియు ఎస్ఎంఎస్ కోసం ఫ్రేమ్‌వర్క్ కార్యాచరణ మరియు పర్యవేక్షణను ఊహించింది, ఇది టెస్టింగ్ మరియు సర్టిఫికేషన్ ఏజెన్సీ ద్వారా నిర్వహించబడుతుంది. ట్రాయ్ నియమించబడిన టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్ సెంటర్ (టీఈసి), టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్, టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్, టెస్ట్ షెడ్యూల్స్ మరియు టెస్ట్ ప్రొసీజర్స్ ఫర్ కండిషనల్ యాక్సెస్ సిస్టమ్ (సిఏఎస్) మరియు సబ్‌స్క్రయిబర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎస్ఎంఎస్)"ని తెలియజేసి నిర్వహించడానికి ఇంటర్‌కనెక్షన్ రెగ్యులేషన్స్, 2017 యొక్క షెడ్యూల్ 9, నిర్వచించిన టెస్ట్ షెడ్యూల్‌లు మరియు టెస్ట్ ప్రొసీజర్‌ల ప్రకారం టెస్టింగ్‌ని నిర్వహించడానికి ఆవశ్యకతలను నెరవేర్చే మరియు గుర్తింపు పొందిన టెస్టింగ్ ల్యాబ్‌లచే పరీక్షించబడిన మరియు ధృవీకరించబడిన అన్ని ఉత్పత్తులకు ధృవీకరణను అందించే గుర్తింపు పొందిన ల్యాబ్‌ల జాబితాను ఎంపానెల్/డిక్లేర్ చేస్తుంది. దీని ప్రకారం టీఈసి టెస్ట్ గైడ్‌లు, ధృవీకరణ విధానాన్ని విడుదల చేసింది. అవి "షరతులతో కూడిన యాక్సెస్ సిస్టమ్ (సిఏఎస్) మరియు సబ్‌స్క్రైబర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎస్ఎంఎస్) యొక్క ధృవీకరణ కోసం సర్టిఫికేషన్ విధానం" మరియు ఇది టెస్ట్ గైడ్ ప్రకారం సిఏఎస్ మరియు ఎస్ఎంఎస్‌లను పరీక్షించడానికి ఒక ఏజెన్సీని కూడా గుర్తించింది. టీఈసి అటువంటి పరీక్షను నిర్వహించడం కోసం మరిన్ని టెస్టింగ్ ల్యాబ్‌లకు గుర్తింపు ఇచ్చే ప్రక్రియలో ఉంది.

ధృవీకరణ ప్రక్రియ పంపిణీ ప్లాట్‌ఫారమ్ ఆపరేటర్‌లచే అమలు చేయబడిన సిస్టమ్‌లలో సిఏఎస్ మరియు ఎస్ఎంఎస్ యొక్క ప్రామాణీకరణను ప్రారంభిస్తుంది, ఇది చందాదారులకు మాత్రమే సబ్‌స్క్రైబ్ చేయబడిన టెలివిజన్ ఛానెల్‌లను యాక్సెస్ చేయగలదు మరియు తద్వారా పైరసీకి చెక్‌ను నిర్ధారిస్తుంది. అలాగే బ్రాడ్‌కాస్టర్‌లు తమ రాబడిలో న్యాయమైన వాటాను పొందుతారు.

ఈరోజు ఆగస్టు 9, 2023న ట్రాయ్ అన్ని పంపిణీ ప్లాట్‌ఫారమ్ ఆపరేటర్‌లకు ఒక కొత్త సిఏఎస్/ఎస్ఎంఎస్‌ని మార్చి 01, 2024న లేదా ఆ తర్వాత అమలు చేయాలనుకుంటే, పరీక్షించిన సిఏఎస్ మరియు ఎస్ఎంఎస్ సిస్టమ్‌లను మాత్రమే అమలు చేయాలని ఆర్డర్ జారీ చేసింది. ఇంటర్‌కనెక్షన్ రెగ్యులేషన్స్, 2017లోని షెడ్యూల్ 9 యొక్క అవసరాలకు అనుగుణంగా అథారిటీచే నియమించబడిన టీఈసి లేదా ఏదైనా ఇతర ఏజెన్సీ ద్వారా గుర్తింపు పొందిన మరియు టీఈసి ద్వారా ధృవీకరించబడిన టెస్టింగ్ ల్యాబ్ ద్వారా అమలు చేయాలి. ఇంకా, డిస్ట్రిబ్యూషన్ ప్లాట్‌ఫారమ్ ఆపరేటర్లు తమ ప్రస్తుతమున్న వాటిని పొందవలసి ఉంటుంది సిఏఎస్ మరియు ఎస్ఎంఎస్‌లు 1 మార్చి 2025న లేదా అంతకు ముందు ఇంటర్‌కనెక్షన్ రెగ్యులేషన్స్, 2017లోని షెడ్యూల్ 9 కింద పేర్కొన్న అవసరాలకు అనుగుణంగా టీఈసి ద్వారా సక్రమంగా పరీక్షించబడిన మరియు ధృవీకరించబడిన సిఏఎస్ మరియు ఎస్ఎంఎస్‌లకు అప్‌గ్రేడ్ చేయబడ్డాయి.

ఆర్డర్ కాపీ ట్రాయ్ వెబ్‌సైట్ (www.trai.gov.in)లో అందుబాటులో ఉంది. స్పష్టత/సమాచారం కోసం శ్రీ అనిల్ కుమార్ భరద్వాజ్, సలహాదారు (బిడిసిఎస్) advbcs-2@trai.gov.in లేదా టెలిఫోన్ నంబర్ +91-11-23237922లో సంప్రదించవచ్చు.

# ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా..మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం : ఎమ్మెల్యే వనమా

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ) : దేశం మెచ్చిన నాయకుడు సీఎం కేసీఆర్ అని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా స్పష్టం చేశారు. తెలంగాణ మరోసారీ బీఆర్ఎస్సే సత్తా చాటుతుందని తేల్చిచెప్పారు.

కాంగ్రెస్ పార్టీ పాచికలు పారవని, అది ఎన్ని ఎత్తులు వేసినా రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది గులాబీ జెండాయేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఎన్నికపై అనర్హత కేసులో ఇటీవల సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం విదితమే.

లఅత్యున్నత న్యాయస్థానంలో ఊరట లభించిన అనంతరం గురువారం తొలిసారిగా కొత్తగూడెం చేరుకున్న ఎమ్మెల్యే వనమాకు.. అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు సుజాతనగర్ మండలం నాయకులగూడెం వద్ద ఘన స్వాగతం పలికారు. డప్పుల చప్పుళ్లు, బైక్ ర్యాలీలు, గులాబీ జెండాలతో కొత్తగూడేనికి తోడ్కొని వచ్చారు. అభిమానులు గజమాలతో సత్కరించారు.

లఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ హాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. కొత్తగూడెం అభివృద్ధికి సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, ఆయన సహకారంతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

లప్రజలు తనకే ఓటు వేసి తనను గెలిపించారని, న్యాయం తన వైపే ఉందని అన్నారు. సుప్రీం కోర్టులో తనకు న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నానని అన్నారు. ముర్రేడు వాగుకు రిటైనింగ్ వాల్‌కు నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే టెండర్ల పక్రియ మొదలవుతుందని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రెండు అసెంబ్లీ స్థానాల్లో బీసీలకు అవకాశం కల్పించాలి

### -సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం వినతి

మధిర ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );స్థానిక మధిర భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు అసెంబ్లీ ఒక పార్లమెంట్ స్థానం జనరల్ ఉండగా కనీసం ఉమ్మడి జిల్లా లో బీసీలకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని కోరుతూ బీసి సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ... జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు జిల్లాలో కనీస ప్రాధాన్యత లేకపోవడం దురదృష్టకరమని ఈసారి ఏ రాజకీయ పార్టీ అయితే ఎక్కువ సీట్లు బీసీల కేటాయిస్తుందో వారి వెంట బీసీలు నడుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి మహిళ విభాగం జిల్లా నాయకురాలు సుగుణ , జిల్లా కార్యదర్శి చల్లా హనుమంతు, సత్తుపల్లి మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి

ములుగు , ఆగష్టు 10: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి వంగపేట,తాడ్వాయి మండలాలకు చెందిన లబ్ధిదారులకు శిజూ కార్యాలయం లో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ మేరకు 11 మంది లబ్ధి దారులకు గాను ఆమె 3లక్షల 3వేల 5వందల రూపాయలను చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం సహాయ నిధి

గత ప్రభుత్వాల హయాంలో పేద ప్రజలు హాస్పిటల్ లోరోగుల పైన పెట్టిన డబ్బు సీఎంఆర్ఎఫ్ ద్వారా తిరిగి పొందవచ్చు అనే విషయం కొంతమంది లీడర్ల కు తప్ప ప్రజలకు ఎవరికీ తెలియదని, ఇప్పుడు ప్రతి వారం పదుల సంఖ్యలో లబ్ధి దారులు శిజూ ఆఫీస్ కు వచ్చి సీఎంఆర్ఎఫ్ కోసం దర్యాస్తు చేసుకుంటున్నారని,ఎన్నో వేల మంది ఇప్పటికి ములుగు జిల్లాలో లబ్ధి పొందారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైతు బంధు అధ్యక్షులు ఆత్మచైర్మన్ మండల అధ్యక్షులు, మండల ఇంచార్జ్ లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు జిల్లా యూవజన విభాగం అధ్యక్షులు నాయకులు జిల్లా సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బీసీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కేంద్ర మంత్రి రాందాస్ అత్వాల్



న్యూ డిల్లీ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );జాతీయ ఓబిసి డిమాండ్ లైన చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ బీసీలకు రెండు లక్షల కోట్లు కేటాయించాలని కోరుతూ కేంద్ర మంత్రి రాందాస్ అత్వాల్ ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం నేతృత్వంలో బీసీ నాయకుల బృందం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ, బిసి విద్యార్థి సంఘం తెలంగాణా అధ్యక్షులు అంజి, బిసి ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, డిల్లీ ఇంచార్జ్ కర్రి వేను మాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్ మరియు తెలంగాణ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జలపల్లి కిరణ్ ,వంశీ, మురళి ,భూమన యాదవ్, బడ్జెట్లో అన్న ప్రధాన డిమాండ్ల పైన చర్చించడం జరిగింది. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి రాందాస్ అత్వాల్ సానుకూలంగా స్పందించి బీసీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.

# అకాల వర్షాల వలన వరద ముంపు గురైనా కొండాయి, దొడ్ల,మల్యాల గ్రామ బాధితులను పరామర్శించిన ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క

### -అసెంబ్లీ సమావేశలా అనంతరం కొండాయి, దొడ్ల, మల్యాల గ్రామాలను పరిశీలించిన ఎమ్మెల్యే సీతక్క గారు రోడ్ లు, ఇండ్లు దుర్భమైనా పరిస్థితి

### -బాధిత ప్రతి కుటుంబానికి ఇండ్లు నిర్మించాలి, రవాణా సదుపాయాం కింద స్టీల్ లేదా రోఫ్ వంతెనను నిర్మించాలి

### -పంట నష్టపోయిన, ఇసుక మెటల్ పోసిన అధికారులు సర్వే చేపట్టి, ప్రభుత్వం సహాయం అందించాలని డిమాండ్ చేశారు



ములుగు , ఆగష్టు 10: (నేటినిజం ప్రతినిధి): ఈ రోజున ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క అసెంబ్లీ సమావేశాలు అనంతరం కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలను పరిశీలించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క గారు మాట్లాడుతూ రోడ్లు మరియు ఇండ్లు దుర్భరమైన పరిస్థితి ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం ఇంకా అందలేదు, ఐ.టీ.డి.ఏ నుండి సాయం అంతంత మాత్రవే,ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణ సాయం కింద ప్రతి కుటుంబానికి 25000/- రూపాయలు,ఇండ్లు నష్ట పోయిన ప్రతి కుటుంబానికి 5 లక్షలు ఇండ్లు నిర్మించుకోవాడికి, మరణించిన ప్రతి కుటుంబానికి 25లక్షలు ప్రభుత్వం అందించాలి. తాత్కాలికంగా రవాణా సదుపాయం కింద స్టీల్ లేదా రోఫ్ వంతెనను నిర్మించాలని కొండాయి, మల్యాల ప్రజలు కోరుకుంటున్నారని .పంట నష్ట పోయిన, ఇసుక మేటలు పోసిన ప్రతి రైతుకు 30000 రూపాయలు ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు,రాష్ట్ర యూత్ అధ్యక్షులు యువ శివ సేన రెడ్డి ఆధ్వర్యంలో 70 కుటుంబాలకు టార్పోలియలను అందించడం జరిగింది అదేవిధంగా ఎలిశెట్టిపల్లి, భూటారం, గంటలకుంట, గుర్రా లబావి గ్రామాల వారికి ఎటువంటి సాయం ప్రభుత్వం నుండి అందలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాయం అందించాలని డిమాండ్ చేసారు లేదంటే రాస్తారోకో లేదా ధర్నా కార్యక్రమాలను చెప్పాడుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివ సేన రెడ్డి, టీపీసీసీ వైస్ సెక్రటరీ మెరుగు రమేష్ రెడ్డి,నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా యూత్ అధ్యక్షులు బానోత్ రవిచందర్,ములుగు వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్, సర్పంచ్ చేల వినయ్ కుమార్,టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్,వర్కింగ్ టౌన్ అధ్యక్షులు నరికొప్పుల శ్రీనివాస్,ముద్రబోయిన రఘు, ఉపసర్పంచ్ కొండాయి మహేష్,టౌన్ యూత్ అధ్యక్షులు బండారు లక్కీ,జిల్లా మహిళా నాయకురాలు కట్కూరి రాధికా,జిల్లా యూత్ సోషల్ మీడియా గద్దల నవీన్,కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా,కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు,సాధనపెల్లి లక్ష్మయ్య, మామిడి రాంబాబు, నెగరికంటి ముత్తేష్,ఖయ్యూమ్, పెద్ది రాజబాబు ,కర్ల తరుణ్, సాయిరాం,శ్రవణ్ ,నాగవత్ కిరణ్, జనార్దన్, మాదరి హరీష్,సునార్కని సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్రూమ్‌ల నిర్మాణంలో ప్రభుత్వం విఫలం -ఈటెల రాజేందర్



మెదక్, ఆగష్టు 10:(నేటినిజం ప్రతినిధి): డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం విఫలమైందని బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు.

గురువారం నర్సాపూర్ పట్టణంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు సంవత్సరాలు అయినా పూర్తికాని డబుల్ బెడ్రూమ్ ఇల్లు తుప్పు పట్టిన స్క్రాప్ స్టీల్ తో ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారని, నాసిరకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 91 వేల ఇల్లు మంజూరు కాగా? ఇప్పటివరకు కేవలం 35వేల ఇండ్లు మాత్రమే పంపిణీ చేశారని ఆయన విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి 9వేల కోట్లు ఇవ్వగా.. వాటితో తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఖర్చు పెడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాల్లో మూడున్నర కోట్ల ఇండ్లు కట్టించిందన్నారు. కేసీఆర్ మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప పనులు మాత్రం తంగేళ్ల దాటవని ఎదేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటివరకు ఎన్ని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పంపిణీ చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నర్సాపూర్ లో 500 డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. 500 ఇండ్లకు లబ్ధిదారుల నుంచి రెండువేల దరఖాస్తులు వచ్చాయన్నారు ఎన్నికల సమయం వరకు సైతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయరన్నారు. మాయ మాటలతో మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉన్నారు.


నిఖిలేశ్వర్ రచనలు

నిఖిల లోకం
సాహిత్య సంగమం

ఆవిష్కరణ

తేది: 13 ఆగష్టు 2023 (ఆదివారం)
సమయం: 10-30 నుంచి
స్థలం: సురభి గ్రాండ్
(శివంరోడ్-బాగ్ అంబర్‌పేట్)

స్వాగతం: కె. రాహుల్
అధ్యక్షులు: కె. శివారెడ్డి
ఆవిష్కర్త: నగ్నముని

పుస్తక పరిచయకర్తలు:
డా. డి. చంద్రశేఖర రెడ్డి
డా. యస్. జతిన్ కుమార్

ప్రసంగాలు:
వోల్గా
డా.కె. శ్రీనివాస్
తెలకపల్లి రవి
ప్రొ. యస్వీ సత్యనారాయణ
డా. నందిని సిధారెడ్డి
ప్రొ. జయధీర్ తిరుమలరావు
జీవన్‌కుమార్ (మా.టి.వే)
నిఖిలేశ్వర్ స్పందన

కృతజ్ఞతలు: కె. సమీర్

మధ్యాహ్న భోజనం (లంచ్) 1.30 Pm to 3 Pm

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షణీయం

**-ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు**

**-ఆర్టీసీ ఉద్యోగులను సత్కరించిన ఎమ్మెల్యే**



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 10:(నేటినిజం ప్రతినిధి): ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం హర్షణీయమని ఎమ్మెల్యే రమేష్ బాబు అన్నారు.గురువారం ఆర్టీసీ ఉద్యోగులని ఎమ్మెల్యే రమేష్ బాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కీలకపాత్ర పోషించి రాష్ట్రాన్ని సాదించుకున్నామని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోనే వేములవాడ డిపో చాలా లాభదాయకంగా ఉన్నదని, లక్షలాది భక్తులను రాజన్న చెంతకు చేరుస్తున్నారని అన్నారు.

ఎందుకంటే పేదల దేవుడు రాజన్న దగ్గరకు వచ్చే భక్తులు స్వంత వాహనంలో వచ్చే స్తోమత లేక ఆర్టీసీ బస్సులలో రాజన్న దర్శనానికి వస్తున్నారని తెలిపారు. భక్తులందరికి అద్భుతమైన సేవలు అందిస్తున్న ఆర్టీసీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. శివరాత్రి సమయంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న సమయంలో మంచి సేవలు ఆర్టీసీ వారు అందిస్తున్నారని, ఉచిత బస్సులు నిర్వహించడం, అలాగే ఆదివారం, సోమవారాలలో ఉచితంగా బస్టాండ్ నుండి దేవాలయం వరకు భక్తులకు రవాణా సౌకర్యం అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ బీఆర్ఎస్ అధికారం ఖాయం

**-అన్ని సర్వేలలో బీఆర్ఎస్ దే పైచేయి**

**-బీఆర్ఎస్ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**-ప్రతీ గ్రామంలో పార్టీ సమావేశాలు నిర్వహించాలి**

**-ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు**

**-రూరల్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో విస్తృత సమావేశం**



రాజన్న సిరిసిల్ల, ఆఆగష్టు 10:(నేటినిజం ప్రతినిధి): మళ్ళీ బీఆర్ఎస్ అధికారం ఖాయమని, అన్ని సర్వేలలో బీఆర్ఎస్ దే పైచేయి నిలిచ్చిందని ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. వేములవాడ రూరల్ మండల బీఆర్ఎస్పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని చెక్క పల్లిగ్రామంలో ఎంఎల్ఏ రమేష్ బాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు రమేష్ మాట్లాడుతూ రానున్న వంద రోజులు కీలకమని,బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన పథకాలు, అభివృద్ధి పనులను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ ఏ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలు కలిసికట్టుగా, సమిష్టిగా విజయవంతం చేస్తున్న నాయకులు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతిష్టాత్మకంగా ప్రతి వంద మందికి ఒక బూత్

కమిటీని వేసుకుందామని, దానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమాయత్తంకావాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమపథకాలైన రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు,కళ్యాణ లక్ష్మి, రుణ మాఫీ, ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్, కేసీఆర్ కిట్, కంటివెలుగు, కళ్యాణ లక్ష్మి, మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు, కుల సంఘాలభవనాల నిర్మాణాలు, మత్స్య కారులకు చేపల పంపిణీ, గీత కార్మికులకు ఆర్థికసహాయం, వైకుంఠ దామాల, క్రీడా ప్రాంగణాలు, ఆర్టీసీ ఉద్యోగస్తుల విలీనం ఇలాఎన్నో కార్యక్రమాలను ప్రజలకు తెలిసేలా పార్టీ యంత్రాంగం కృషి చేయాలనిఅన్నారు. ఇప్పుడే పార్టీ యంత్రాంగంకీలకంగా వుండాలని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ సమావేశాలు జరగాలనిఅన్నారు. రానున్న రోజులో అన్ని పథకాలను పారదర్శకంగా ఎంపికచేస్తామన్నారు. దేశంలో ఎక్కడా జరగని సంక్షేమ పథకాలు తెలంగాణాలో జరుగుతున్నాయని, దేశంలో తెలంగాణా ఆదర్శంగా వున్నదని అన్నారు. రాష్ట్రంలో ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. అతి త్వరలో సీఎం జిల్లాకురానున్నారని అన్నారు. సూర్యోదయం, సూర్యాస్తమయం ఎలాగో కేసీఆర్ మూడవ సారి సీఎం కావడం తథ్యమన్నారు. ఏ ఆపద వచ్చిన ప్రతి కార్యకర్తనుఆదుకుంటామని అన్నారు. పార్టీలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని వేములవాడ నియోజకవర్గం క్రమశిక్షణకు మారుపేరని, రమేష్ బాబుని, వారి వెనుక వున్నసైన్యాన్ని ఎవరు బదనాం చేయలేరని తెలిపారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ ఆధ్వర్యంలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా వుందని, అభివృద్ధిలో ముందుందని అన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా గెలుపు మనదేనని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు చేరుతున్నాయని, వాటిని తెలియపరచవలసిన బాధ్యత మనందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి యేష వాణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్బాలరెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం హనుమాండ్లు, పార్టీ మండలఅధ్యక్షులు గోస్కుల రవి, సర్పంచులు, ఎంపిటిసీలు, అన్ని గ్రామాల పార్టీఅధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# మిద్దె రాములుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రమేష్ బాబు



రాజన్న సిరిసిల్ల, ఆఆగష్టు 10:(నేటినిజం ప్రతినిధి): కళాకారులు, జానపద రంగ గాయకులు మిద్దె రాములు జయంతి సందర్భంగా వారి నివాసంలో గురువారం వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొప్ప కళాకారులు మిద్దె రాములు గారు అని ఈ ప్రాంతంలో డా.సి.నారాయణ రెడ్డి అంతటి గొప్ప వ్యక్తుల్లో వారితో సమానంగా మన మిద్దె రాములు ఉంటారని అన్నారు. రానున్న కాలంలో మన సి.నా.రే కళాభావన్ 10కోట్లతో ఆధునిక సౌకర్యాలతో నిర్మించబోతున్నామని దీనివలన ఇక్కడి కళాకారులకు నిత్యం సాధన చేసుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసామని అన్నారు. మిద్దె రాములు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా గొప్ప కళాకారులు కావడం సంతోషించాల్సిన విషయమని అన్నారు. మిద్దె రాములు జానపద రంగానికి ఎనలేని కృషి చేసి ఎంతో మంది గుండెల్లో నిలిచిపోయారు అలంటి మహానుభావుడు మా అందరి గుండెల్లో ఎప్పుడు ఉంటారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, జోగిని శంకర్, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, ప్రజా ప్రతినిధులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డిఆర్ఎఫ్ సేవలు అభినందనీయం-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



ములుగు , ఆగష్టు 10:(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో గత నెలలో వచ్చిన వరదలతో అంతలాకుతులమైన లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను ఎన్డిఆర్ఎఫ్ బృందాలు విజయవంతమైన రెస్క్యూ ఆపరేషన్ చేశాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అభినందించారు.

గురువారం కలెక్టరేట్ లో సహాయక చర్యల అనంతరం ఫ్లీ/సీఇ/10బిస్త్ర:నిలో కమాండింగ్ అధికారి కార్యాలయ పర్దీప్ కుమార్ ఎబొూఖ/ ఉఆ మరియు పింటు నంది ఎబొూఖ/ ఉఆ నేతృత్వంలోని ఎన్ డి ఆర్ ఎఫ్ (23) సభ్యులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి రిలీవ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎస్పీ గౌస్ ఆలం , జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి లతో కలసి ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం నకు మెమొనీటు, శాలవులతో సత్కరించి వారి సేవాలని కొనియాడారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జులై 19 చర్యలకు సిద్ధమై వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడే దిశలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను పిలిపించుకోవడం జరిగిందని వారి సహాయంతో వరదల్లో చిక్కుకున్న ప్రజలను కాపాడుకోవడం జరిగిందని వారన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు వారిని కాపాడడమే కాకుండా వారికి నిత్యవసర సరుకులు కూడా సరఫరా చేయడం వరదల్లో చిక్కుకున్న వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు చేపట్టడం జరిగిందని ఆమె అన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఈ వర్షాకాలం జిల్లాలో తీవ్రమైన ప్రజా, వ్యవసాయ నష్టం మిగిల్చిందని చెప్పుకోవచ్చు ఏ సంవత్సరం లేని విధంగా ఈసారి అర్ధరాత్రి సమయంలో భారీ వర్షం వలన చెరువులు కుంటలు భారీగా నిండి తెగిపోవడం వలన ప్రాణనష్టం జరిగిందని అన్నారు. ముందస్తు చర్య నిమిత్తం జిల్లా యంత్రాంగం లోతట్టు ప్రజలను కాపాడే చర్యలు చేపట్టినప్పటికీ కూడా ఈ ప్రమాదాలు జరిగాయని ఆమె అన్నారు. మేడారంలో సెల్ఫోన్ సిగ్నల్స్ ఉండడం వలన కొంతమందిని వరదలో చిక్కుకున్న వారిని కాపాడుకోవడం జరిగిందని వారన్నారు. ఈ ప్రమాదాల నుంచి ఎన్టీఆర్ బృందాలు జిల్లా పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ వివిధ శాఖల సహాయ సహకారాలతో మన జిల్లా ప్రజలను కాపాడుకోవడం జరిగిందని ఎన్టీఆర్ బృందాలు సహాయక చర్యల్లో ఎటువంటి అలసత్వం లేకుండా విధులు నిర్వహించారని ఆమె అన్నారు.

ఈ సందర్భంగా పర్దీప్ కుమార్ మాట్లాడుతూ జిల్లా లోని ఎలిసెట్టిపల్లి, ముత్యం ధారా మేడారం, కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలు నీటిమయం అయినందున పలువురు చెట్లు, భవనాలు, రేకుల షెడ్లను ఆసరాగా చేసుకుని ఉన్నవారిని, జిల్లా కలెక్టర్ సూచన మేరకు మేము రంగంలోకి దిగి రక్షణ సేవలను అందించాం. మేడారంలోని జంపన్న వాగు వద్ద హై పవర్ బోర్డులలో ఎన్డీఆర్ఎఫ్ బలగాలు వెళ్లి చాలా మందిని రక్షించాము. ముత్యం దార పర్యాటకులను రక్షించమనీ, ఎలిశెట్టిపల్లిలో గర్భిణీలు బాలింతలు చిన్నారులను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించాము, అంతేకాకుండా ముంపు తట్టు ప్రాంతాలలోని ప్రజలకు వారి ఆకలిని తీర్చడానికి వచ్చిన హారాన్ని సైతం పడవలో తీసుకెళ్లి అందజేశాము. కొండయిలో మృతి చెందిన ఎనిమిది మంది మృతి దేహాలతో పాటు కుటుంబ సభ్యులను వాగు దాటించమని అన్నారు.




ప్రజాయుద్ధనౌక
గద్దర్
సంస్మరణ సభ
12-08-2023
శనివారం 3గంల నుంచి
ప్రెస్ క్లబ్ , గాంధీనగర్ విజయవాడ
నిర్వాహణ: కవులు, రచయితల , వివిధ ప్రజాసంఘాలు ,
వివరాలకై: 9676609234


# నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దు -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరికిల్ల, ఆగస్ట్ 9: నేటి నిజం ప్రతినిధి నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని రాజన్న సిరికిల్ల ఎస్పీ అఖిల మహాజన్ పేర్కొన్నారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల మోసాలను అరికట్టేందుకు, కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ తరపున అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఉద్యోగు, ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు యువకులు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెన్సీల మాత్రమే ఆశ్రయించలని అన్నారు. ఉపాధి,ఉద్యోగాల కోసం విదేశాలకి వెల్లేవారికి నకిలి ఏజెంట్లు ఉద్యోగాలు ఇప్పిస్తామని,ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మోసాలకు పాల్పడుతున్న ఏజెంట్ల మీద 21 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మోసపోయిన బాధితులు 8712656411 ను సంప్రదించాలని తెలిపారు.

# సామాన్య భక్తుడికే పెద్దపీట.. నూతన టీటీడీ చైర్మన్ భూమన

తిరుపతి, ఆగష్టు 10:సామాన్య భక్తుడికే పెద్దపీట వేస్తున్నామని.. సామాన్య భక్తుడే తన మొదటి ప్రాధాన్యత అని నూతన టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. టిటిడి చైర్మన్ గా భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ? ధనవంతులకు ఊడిగం చెయ్యడానికో? వారికి ప్రాధాన్యత ఇవ్వడానికో ఈ పదవి చేపట్టలేదన్నారు. హిందూ ధార్మికతను పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. దేవుడిని ఎక్కువ సమయం దర్శనం చేసుకోవడం కాదు స్వామి భక్తుడికి అనుగ్రహించే క్షణకాల దర్శనం లభిస్తే చాలు అన్నారు.

టిటిడి చైర్మన్ గా పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నా ఎక్కువ సమయం స్వామివారిని దర్శించుకోవాలన్న కోరిక సమంజసం కాదన్నారు. కోట్లాది మంది టిటిడి చైర్మన్ పదవిని ఆశిస్తూ వుంటే? సామాన్య భక్తుడినైన తనను స్వామి వారు అనుగ్రహించారన్నారు. నాలుగు సంవత్సరాలు పాలక మండలి సభ్యుడిగా వున్నా నాలుగు సార్లు కూడా విఐపి బ్రేక్ దర్శనానికి వెళ్లలేదన్నారు. సామాన్య భక్తుడిలాగే స్వామివారిని మహా లఘు విధానంలో అభక్తులకు దర్శనం చెయ్యించడమే కాదు? భక్తులు వద్దకే ఆధ్యాత్మిక కార్యక్రమాలను తీసుకెళ్తామన్నారు. చిన్న సమస్య కూడా లేకుండా రోజుకి 85వేల మంది భక్తులుకు దర్శనం చెయ్యిస్తున్న ఆలయం తిరుమలే అన్నారు. తాను దర్శనాలు చేసుకోవడానికి దర్శనాలు చెయ్యించడానికి అయిన అధ్యక్షుడిని కాదన్నారు. సామాన్య భక్తులకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. సామాన్యుడి వైపు? టిటిడి ఉద్యోగుల వైపు వుంటానన్నారు. తండ్రి, కొడుకులు ఇద్దరికి పాలకమండలి అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం తనకు ఒక్కడికే వచ్చిందని తెలిపారు.

# నెఫ్రోప్లస్ ఆధ్వర్యంలో డయాలసిస్, కిడ్నీ కేర్‌పై అవగాహన

హైదరాబాద్, ఆగష్టు 10: డయాలసిస్ రోగుల రోజువారీ జీవితంపై ప్రభావం చూపే అంశాలపై నెఫ్రోప్లస్ ఆధ్వర్యంలో నగరంలోని హోటల్ షెల్టన్లో ఆదివారం అవగాహన కల్పించారు. 'ఆషాయెయిన్' అనే పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెఫ్రోప్లస్ సహ వ్యవస్థాపకుడు కమల్ డి షా మాట్లాడుతూ ఈ ఒక్క రోజు నిడివి గల ఎడ్యుటైన్మెంట్ ఈవెంట్కు హాజరైన వారికి అద్భుతమైన లెర్నింగ్ గ్రౌండ్గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో 130 మంది రోగులు, వారి సంరక్షకులు పాల్గొన్నారని తెలిపారు. రోగులు తమ తోటి వారితో కనెక్ట్ అవ్వడానికి ఇది ఒక అవకాశంగా ఉపయోగించుకున్నారని చెప్పారు.

ఆషాయెయిన్ విద్యా కార్యక్రమం మాత్రమే కాదు, డయాలసిస్ రోగులకు ఇది ఒక అద్భుత అవకాశం అన్నారు. రోగనిర్ధారణ తర్వాత కూడా సంపూర్ణమైన, చక్కటి జీవితాన్ని గడపడం సాధ్యమవుతుందన్నారు. ఆషాయోయిన్ ద్వారా డయాలసిస్, మూత్రపిండ సమస్యలతో బాధపడుతున్న రోగులకు కొత్త జీవన ప్రమాణాలను నెలకొల్పాలని ఆశిస్తున్నామన్నారు. తద్వారా సౌకర్యవంతమైన జీవితాన్ని మాత్రమే కాకుండా ఉల్లాసంగా, ఆశాజనకంగా జీవించగలరని తెలిపారు. డయాలసిస్ రోగుల జీవితాల్లో వెలుగునిచ్చేందుకు వైద్యులు బీఎన్ఆర్ రమేష్, కే సంజీవరావు వంటి నెఫ్రాలజీ రంగానికి చెందిన విశిష్ట నిపుణులు ప్యానెల్కు ఆహ్వానించబడ్డారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదు : కొత్త ప్రభాకర్ రెడ్డి

న్యూ ఢిల్లీ ఆగష్టు 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ ప్రభుత్వంనిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కు కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదని బీఆర్ఎస్ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.

గురువారం నాడు లోక్సభలో అవిశ్వాస తీర్మానంపై ఎంపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేకాళేశ్వరం ప్రాజెక్టు కేంద్రం నిధులు ఇచ్చిందని చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

"దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించాం.కాళేశ్వరంకు జాతీయ హోదా ఇవ్వాలని కోరాం.ప్రధాన మంత్రికి , కేంద్రానికి సీఎం కేసీఆర్ లేఖ రాశారు.

వాట్సాప్, సోషల్ మీడియాలో అబద్ధాలు ప్రచారం చేసినట్టు, పార్లమెంట్లో కూడా అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రజల కోసం అడిగింది కూడా ఏమీ లేదు" అని లోక్ సభలో అవిశ్వాస తీర్మానంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కేంద్రంపై నిప్పులు చెరిగారు.

# మిద్దె రాములుకు కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ నివాళి



రాజన్న సిరిసిల్ల, ఆఆగష్టు 10:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని తిప్పాపురంలో మిద్దె రాములు 83వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మిద్దె రాములకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మిద్దె రాములు కళాకారునిగా ప్రజా జీవితంలో ఎంతో మందిని ఒగ్గు కళాకారులుగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఎన్నో అవార్డులు అందుకొని , భారతదేశానికే గర్వకారణంగా నిలిచారన్నారు. ఒగ్గు కళాకారులుగా తెలంగాణలో తీరని లోటుగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్, సంఘ స్వామి, వస్తాదు కృష్ణ, నాగుల మహేష్, నరేష్, నాగుల రవి తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

**-కాంగ్రెస్ నాయకుడు ఆది శ్రీనివాస్**



రాజన్న సిరిసిల్ల, ఆఆగష్టు 10:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని 21 వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచార భాగంలో గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. 9 సంవత్సరాలలో చెయ్యని పనులు టిఆర్ఎస్ పార్టీ మూడు నెలల్లో ఎలా చేస్తారని ప్రశ్నించారు. మొన్నటి రోజు రాష్ట్ర మంత్రి కేటీ రామారావు, స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబు 200 కోట్లతో వేములవాడ అభివృద్ధి కొబ్బరికాయ కొట్టడమే తప్ప చేసిందేమి లేదన్నారు. 2018లో అభివృద్ధి పనులకు హామీ ఇచ్చి, ఇంతవరకు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయుటలో టిఆర్ఎస్ పార్టీ మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రజానీకం ఇప్పటికైనా స్థానికంగా ఉండే నాయకులకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూరగాయల కొమురయ్య, చిలక రమేష్, సంఘ స్వామి, చంద్రగిరి శ్రీనివాస్, కూర దేవయ్య, మస్తాన్, వస్తాది కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవతో మేడ్చల్‌కు మంచిపేరు తేవాలి.. మల్లారెడ్డి



హైదరాబాద్, ఆగష్టు 10:వీఆర్ఏలు ప్రభుత్వ ఉద్యోగులుగా మంచి సేవ చేసి మేడ్చల్ జిల్లాకు మంచి పేరు తేవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఆకాంక్షించారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి వీఆర్ఏలకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏ లను ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ప్రకటన చేసిన విషయం తెలిసిందే.

అందులో భాగంగా గురువారం మేడ్చల్ జిల్లాలో 131 మంది గ్రామ సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ తో కలిసి నియామకపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రి మనకు లభించటం మన అదృష్టమన్నారు.


అనితరుడు
ముప్వా శ్రీనివాసరావు
కవితాంతరంగ విశ్లేషణలు@366
ఆవిష్కరణ



సంపాదకులు
ఖాదర్ మొహియుద్దీన్
సీతారాం
ప్రసేన్
పగిడిపల్లి వెంకటేశ్వర్లు
అనిల్ డ్యాని
12 08.2023 5.00pm
సుందరయ్య విజ్ఞాన కేంద్రం,హైదరాబాద్
నిర్వహణ
తెలంగాణ సాహితి
జాషువా సాహిత్య వేదిక,ఖమ్మం
ముప్వా పద్మావతి రంగయ్య ఫౌండేషన్


Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com